సిద్ధిపేట ఆలేరు రోడ్డు మూసివేత

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో పై ఓవర్ మార్గం ద్వారా పోచమ్మగుడి పరిసరాలలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆర్అండ్‌బి అధికారులు సిద్దిపేట ఆలేరు రోడ్డు మూసివేశారు. కొలనుపాక, బచ్చన్నపేట, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాలు ఆలేరు పట్టణంలోని లంపాక రోడ్డు మీదుగా , సంతోషిమాత గుడి, శ్రీ కనకదుర్గ ఆలయం నుండి హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారికి మళ్ళించారు అటు నుండి నేరుగా బస్టాండ్ వాహనాలు వెళ్తాయి. భారీ వాహనాలు అనుమతి లేకపోవడంతో జనగాం మీదుగా బచ్చన్నపేట, సిద్దిపేటకు వెళ్లాలని సంబంధిత అధికారులు వాహన ప్రయాణికులకి విజ్ఞప్తి చేశారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 27 జూన్ 2023

పేదలకు అండగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని అయోధ్య నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన ఐటి పాముల రమేష్, కళ్యాణి కుటుంబానికి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయంతో పాటు నిత్యవసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, పున్న అశ్వన్, ప్రసాద్, ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, శ్రీకాంత్, సైదులు, సతీష్, శ్రీనివాస్, ఆసిఫ్, క్రాంతి పాల్గొన్నారు. రమేష్ తల్లి నాగమ్మ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌కి ధన్యవాదాలు తెలిపారు.

వెంటనే రుణ మాఫీ చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి
- రైతుల రుణాలను మాఫీ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం లక్షలోపు పంట రుణాలను మాఫీ చేస్తానని ప్రకటించి ఏండ్లు గడిచిన మాఫీ చేయకపోవడం ఏమిటని, వెంటనే రుణాలు మాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో ఉన్న జిల్లా కేంద్ర కోఆపరేటివ్ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల రుణమాఫీ చేయకపోగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని, బ్యాంకులు తిరిగి రుణాలు ఇవ్వడం లేదని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా రుణాలు మాఫీ చేసి రైతాంగానికి పంట రుణాలు వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతాంగం అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురించుతున్నాయని, ప్రభుత్వ పెద్దలు అర్థం చేసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే రుణాలను మాఫీ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతాంగంతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కోఆపరేటివ్ జీఎంకు వినతి పత్రం అందజేసి వినతి పత్రాన్ని సీఎం కేసీఆర్‌కు పంపాలని జీఎంని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, డీసీసీబీ మాజీ జిల్లా వైస్ చైర్మెన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, పాలడుగు నాగార్జున, పట్టణ కార్యదర్శి ఎండి.సలీం, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నాయకులు ఊట్కూరు నారాయణరెడ్డి, జిల్లా అంజయ్య, కొండా వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, దండంపెల్లి సరోజ, భూతం అరుణకుమారి, మైల యాదయ్య, పాక లింగయ్య, రుద్రాక్షి శేఖర్, ఆకిటి లింగమ్మ, గాదె నర్సింహ, బొల్లోజు భారతమ్మ, బొల్లు రవీందర్, ఉప్పుల గోపాలు, గోలి నరసింహ, వెంకటమ్మ, చిలకరాజు బిక్షం, దొండా కృష్ణారెడ్డి, పబ్బిళ్ళ ఎల్లయ్య, ఊట్కూరు మధుసూదనరెడ్డి, మారగొని నగేష్, మన్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణం కోసం రూ.3 లక్షలు మంజూరు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి. జహంగీర్



నవతెలంగాణ-చౌటుప్పల్

అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు మంజూరుచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) మున్సిపల్‌కమిటీ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, స్థలాలు ఉన్న వారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థలాలు ఉండి ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని, అదే విధంగా పైరవీలకు అవకాశం లేకుండా వార్డుసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. జిల్లాలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు మిగిలి ఉన్నాయో సర్వే నిర్వహించి, వాటన్నింటిని ఇంటి స్థలాలకు ఇవ్వాలన్నారు. ఒక్కో ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు గోశిక స్వామి, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, ఎర్ర ఊషయ్య తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, గంజి రామచంద్రం, గుర్రం నర్సింహా, పర్నె ధర్మారెడ్డి, మొగుదాల రాములు, దొడ్డ ఆండాలు, ఎమ్‌డి.రేష్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ రెండుగదుల ఇందిరమ్మ ఇండ్లు

- ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే 2 లక్షల కొలువుల భర్తీ.
- రోడ్డు పక్కనే సీఎల్పీనేత భట్టి విక్రమార్కకు రొట్టెలు కాల్చి పెట్టిన ఆడబిడ్డలు



నవతెలంగాణ-చివ్వెంల

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం మున్యానాయక్ తండాలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా పాదయాత్ర చేస్తున్న భట్టి విక్రమార్క సోమవారం కొండల్ రాయినిగూడెంలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు ఎదురేగివెళ్లి ప్రజలు ఘనస్వాగతం పలికారు. చిన్న పిల్లల నుంచి పండుముసలి వరకూ.. ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొన్నారు. గ్రామం మొదలు నుంచి చివరి వరకూ.. ఆటపాటలతో కోలాటలతో పాదయాత్రగా సాగడం విశేషం. తండాలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న సమయంలో రోడ్డు పక్కన బాణోత్ సుజాత, బాణోత్ దుర్గాబాయి. బాణెత్ దేవిక, బాణోత్ ప్రమీలలు రోడ్డు పక్కనే రొట్టెలు చేస్తున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారి వద్దకు రాగానే రోడ్డుపక్కనే రెండు మంచాలు వేసి ఆయనకు వేడివేడిగా రొట్టెలు చేసిపెట్టారు. ఈ సందర్భంగా వారితో పాటు అక్కడున్న గ్రామస్తులంతా మూకుమ్మడిగా భట్టి విక్రమార్కతో గ్రామ సమస్యలు చెప్పారు. చదువుకున్న బిడ్డలకు కొలువులు లేవు, ఇండ్లు లేవు, గ్యాస్ ధర కొనేట్లుగాలేదు, భూములు లేవు, బతికేందుకు ఉపాధి అవకాశాలు లేవంటూ చెప్పారు. వారినుద్దేశించి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే. కాంగ్రెస్ ప్రభుత్వమే. అప్పుడు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు రూ. 5లక్షలు, వంద రోజులు పనికి వెళ్లే వారికి, నిరుపేద కూలీలకు ఏడాది రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక ఇంట్లో ఉండే ఇద్దరు ముసలవ్వకు, తాతకు వృద్ధాప్య ఫించన్ ఇస్తామని, ప్రభుత్వం వచ్చిన తొలిఏడాదే 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని స్పష్టంగా చెప్పారు. నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మున్యానాయక్‌తండా నుంచి పాదయాత్రగా వస్తున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎస్సారెస్పీ నీటి కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మాట్లాడుతూ.. నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా నిర్మించిన కాకతీయ కాలువ ఎక్స్‌టెన్షన్ ఫేజ్ 2 కాలువ ద్వారా నీళ్ల వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు ధరావత్ వీరన్ననాయక్, చింతమల్ల రమేష్, వెన్న మధుకర్‌రెడ్డి, అమరారావు శ్రీను, దొనకొండ మహేష్, సమీర్, రాములునాయక్, వెంకన్నవీరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ -భువనగిరి రూరల్

ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుండి 85 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో 59 రెవిన్యూ శాఖ, మున్సిపల్ శాఖ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి 3, జిల్లా అటవీ శాఖ 3, విద్యాశాఖ 5, నీటిపారుదల శాఖ 2, జిల్లా పంచాయితీ 5, సర్వే ల్యాండ్ 2, ఐసిడిఎస్, యువజన శాఖ, ఎస్సీ కార్పోరేషన్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగలక్ష్మి, సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్ నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని రాస్తారోకో

దేవరకొండ: దేవరకొండ పట్టణంలోని దొంతినేని వెంకట నర్సమ్మ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని ఉపసంహరణ చేసుకో వాలని ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యుఐ, యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహిం చారు. అనంతరం కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వు లను దహనం చేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల స్థలంలో వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని ఉపసంహరణ చేసుకోవాలని గతంలో అధికారులను వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో మార్కెట్ నిర్మిస్తే విపరీతమైన కాలుష్యతాలు ఏర్పడి దుర్వాసనతో అంటురోగాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దొంతినేని వెంకట నర్సమ్మ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల స్థలంలో మార్కెట్ నిర్మాణాన్ని ఉపసంహారణ చేసుకుని విద్యార్థుల భవిష్యత్ కాపాడాలన్నారు. లేని పక్షంలో విద్యార్థుల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు నేనావత్ కుమార్ నాయక్, సక్కు నాయక్, కుర్ర రాహుల్, సయ్యద్ ఫయాజ్, మొహమ్మద్ సబన్, నరేష్, దీపావతజ్ శ్రవణ్,కేతావత్ చందు, కార్తీక్, నాని, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- ప్రజావాణిలో 62 ధరఖాస్తులు స్వీకరణ
- ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంతకేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై సంబంధితశాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు.దరఖాస్తులతో అర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 62 దరఖాస్తులను స్వీకరించగా అందులో తహసీల్దార్ 22, ఆర్డీఓ సూర్యాపేట 07,డీఆర్డీఓ 04, ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 29 ఫిర్యాదులను స్వీకరించామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి డీఆర్ఓ రాజేంద్రకుమార్, కోదాడ ఆర్డీఓ కిశోర్‌కుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డీసీపీ రాజేశ్‌చంద్ర



నవతెలంగాణ - భువనగిరి

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర అన్నారు. సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి మిషన్ పరివర్తనపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల వల్ల జీవితాలు అంధకారమవుతాయని తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా శిక్షార్హులని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలను పండించడం, వాటిని అక్రమంగా రవాణ చేయడం చట్టరిత్యా నేరమన్నారు. అంతకుముందు మాదక ద్రవ్యాల నిరోధంపై ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మహిళా శిశు సంక్షేమ అధికారి జి.అన్నపూర్ణ , ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ యశోద జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ శశికళ, సీనియర్ అసిస్టెంట్ సోమేశ్, నరేశ్ పాల్గొన్నారు.

సోమపంగు కిరణ్ ప్రథమవర్థంతి



మునగాల : మండలపరిధిలోని నర్సింహుల గూడెంలో సోమవారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ సభ్యులు, యువ కార్యకర్త సోమపంగు కిరణ్ ప్రథమవర్థంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోటగోపి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ మండలకార్యదర్శి చందా చంద్రయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్‌సైదా, జూలకంటి కొండారెడ్డి శాఖ కార్యదర్శులు మారం వెంకటరెడ్డి,మారం ఉదయమ్మ,వార్డు సభ్యులు ఉబ్బపల్లి సత్య నారాయణ, జూలకంటి కర్నాకర్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాసరెడ్డి, మృతుని తల్లిదండ్రులు సోమపంగు శరబంధ,ఈదమ్మ, పార్టీ శాఖా సభ్యులు పాల్గొన్నారు.

పేలుడులో మృతి చెందిన వారిపట్ల ఎంపీ కోమటిరెడ్డి దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- వ్యక్తిగతంగా ఆర్థిక సాయం చేస్తానని హామీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని బర్కత్పురా కాలనీలో బనానా గోదాంలో ఏసీ కంప్రెసర్ పేలి ఇద్దరు మృతి చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఏసీ కంప్రెసర్ పేలి కోల్డ్ స్టోరేజ్ ఓనర్ షేక్ కలీం, అందులో పనిచేసే సాజిత్ మృతి చెందడం బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. తన వ్యక్తిగతంగా మృతుల కుటుంబాలను ఆదుకుంటానని పేర్కొన్నారు.



పెట్రోల్ బాటిల్‌తో రైతు ఆందోళన

నవతెలంగాణ-చండూరు

స్థానిక రైతు సేవాకార సంఘం వద్ద బాటిల్‌తో ఓ రైతు ఆందోళన చేసిన సంఘటన సోమవారం మండలంలో కలకలం రేపింది. మున్సిపల్ పరిధిలోని అంగర పేటకు చెందిన కడారి ఆంజనేయులు అనే రైతు తను కౌలు తీసుకొని పండించిన వరి ధాన్యం 234 బస్తాలు ఇడికోజు నాగరాజు అనే వ్యక్తి పేరు మీద ధాన్యాన్ని అమ్ముకున్నాడు. ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు ఇలాంటి రసీదు ఇవ్వలేదు. ధాన్యం క్వింటాలు 10 కేజీల ధాన్యం కట్ చేశారన్నారు. తాను అమ్ముకున్న ధాన్యంకు బిల్లులు ఇవ్వకుండా మొత్తం బిల్లుపై రూ. ఇరవై వేలు కోత విధించారని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. 208 బస్తాలకు ట్రాక్ షీట్ ఇచ్చారని, మిగతా బస్తాలకు బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. మిగతా బస్తాల బిల్లులు అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. అధికారులు న్యాయం చేస్తారని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించాడు.

విద్య ద్వారానే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు


నవతెలంగాణ-చౌటుప్పల్



విద్య ద్వారానే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు వస్తాయని పుడమి ఇన్‌ఫ్రా ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్. రామచంద్రం అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కుర్చీలు, టేబుళ్లు, పరీక్ష ప్యాడ్లు, ఇతర అవసరాల కోసం లక్ష రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రేగట్టె రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహాగౌడ్, బొంగు బాదుషాగౌడ్, జంపాల కృష్ణ, దొనకొండ యాదయ్య, నల్ల అంజయ్య, రవీందర్, సైదులు, మార్కు, నర్సింహా పాల్గొన్నారు.

బస్సు కిరాయి ఇంతనా!

సంస్థాన్ నారాయణపురం: నారాయణపురం-చౌటుప్పల్ బస్సు కిరాయి రూ.20 అనుకొని అందరు బస్సు ఎక్కారు. బస్సు కండక్టర్ టిక్కెట్లు ఇచ్చుడు ప్రారంభించారు.ప్రయాణికులు రూ.20 ఇచ్చి చౌటుప్పల్ ఒకటి ఇవ్వమని అడిగారు. కండక్టర్ కే.30 ఇవ్వమని అడగడంతో ప్రయాణికులు ఒక్కసారిగా అవాక్కు అయ్యారు.10 కి.మీ దూరానికి రూ.30 ఏందని ఎవరికి వారే ప్రశ్నించుకున్నారు. నల్లగొండ డిపోకు చెందిన బస్సులన్నీరూ.20లకే చౌటుప్పల్ కు తీసుకుపోతుండగా రూ.30 ఎందుకని ప్రశ్నించారు. ఇది ఇబ్రహీంపట్నం డిపో బస్సు రేటు పెంచింది ఇలాగే ఉంటుంది అంటూ కండక్టర్ సమాధానం చెప్పినట్లు ప్రయాణికులు తెలిపారు.ఇబ్రంపట్నం ఆర్టీసీ డిపోకు చెందిన బస్ సర్వీస్ టికెట్ నారాయణపురం-చౌటుప్పల్ బస్ టికెట్ రూ.20లు చేయాలని ప్రయాణికులు డిపో మేనేజర్‌ని కోరారు.



బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- గ్రీవేన్స్‌లో ఎస్పీ అపూర్వరావు



నవతెలంగాణ-నల్లగొండ

భాదితుల ఫిర్యాదులను స్వీకరించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిషార నిమిత్తం వచ్చిన ప్రజల నుండి మొత్తం 60 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత శాఖలను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కాళిందిని, గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఛాన్సలర్ తమిళిసైకు పుస్తకం బహుకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణలో ఉన్న విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసైకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ చో ల్లేటి గోపాల్‌రెడ్డి, ఓఎస్‌డీ ఆచార్య అల్వాల్ రవితో కలిసి సోమవారం రాష్ట్ర రాజధాని రాజ్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుస్తకం బహుకరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ పుస్తకాలు దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా వ్యాపారం చేస్తున్నాం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో డీఈఓ బొల్లారం బిక్షపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, మహమ్మద్ సోహెల్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం గడిచిన కూడా ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు పూర్తిగా విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గతంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ ప్రకటనలు, హామీలు అమలు చేయలేదని, ఈ రాష్ట్రంలో 15వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా మౌలిక వసతులు ఉపాధ్యాయులు లేక విద్యార్థికి నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ వెంటనే అందజేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా నాయకులు విజయ్, శ్రీకాంత్, తీగల రాజు, శివకుమార్, నర్సింహా, మనోజ్, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐఎంజీ గోదాముల నుండి రేషన్ డీలర్లకు బ్లూటూత్, బయోమెట్రిక్ సిస్టంతో వేబ్రిడ్జిల ద్వారా నికర తూకంతో బియ్యం సరఫరా చేయాలని రేషన్ డీలర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పారేపల్లి నాగరాజు, కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పరిసరఫరాల అధికారిని కలిసి హైకోర్టు ఉత్తర్వుల కాఫీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు రోజులలో రేషన్ షాపులకు అలాట్మెంట్ వచ్చే అవకాశం ఉందని, అందువల్ల గోదాముల నుండి వే బ్రిడ్జి ద్వారా ఖచ్చితమైన తూకంతో బ్లూటూత్ ద్వారా డీలర్ తన వేలిముద్రను ఈపాస్ మిషన్లో వేస్తేనే సరుకులు వస్తాయని తెలిపారు. తూకం లేకుండా బియ్యాన్ని ఏ డీలర్ కూడా దిగుమతి చేసుకోవద్దని పిలుపునిచ్చారు. గోదాం ఇన్‌చార్జ్‌లు బియ్యం పంపుతున్నామని ఫోన్ ద్వారా తెలియజేస్తే డీలర్లు వెంటనే వే బ్రిడ్జి ద్వారా తూకం వేసిస్తే దించుకుంటామని తెలపాలని పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా కార్యవర్గం, డివిజన్ కార్యవర్గం, ఐఎంజీ కార్యవర్గం, మండల కార్యవర్గాలు చొరవ తీసుకొని పనిచేయాలని చేయాలని కోరారు. డీఎస్‌ఓను కలిసిన వారిలో పలువురు రేషన్ డీలర్లు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



జులై నెలలో హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే ఎమ్మార్పీఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జి ఆడెపు నాగర్జున మాదిగ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై జరుగుతున్న పోరాటంలో మాదిగలందరూ పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎం.గోపాల్ మాదిగ, పీ.సహదేవుడు, అంకూరి నాగరాజు, నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు పంది నగేష్ మాదిగ, ఉపాధ్యక్షులు ఏ. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీను, చిన ముత్యాలు, శ్రీనివాస్, పంది అంజయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ నల్లగొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు డైరెక్టర్ కే.విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. studycircle.cgg.gov.in/tsbcw ద్వారా నేటి నుండి జూలై 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు టీఎస్ బిసి స్టడీ సర్కిల్, నల్లగొండ లేదా 08682-220007 ను సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షునిగా సికిందర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడిగా సికిందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సికిందర్‌కు నాయకులు నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలో పార్టీ పటిష్టతకు తనవంతుగా చేస్తానని అన్నారు. తన నియామకానికి కృషిచేసిన డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, పట్టణాధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు పగిది రామలింగయ్యయాదవ్ మాట్లాడుతూ యువత కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖరరెడ్డి, గంధం రామకృష్ణ, జానీ, నాయకులు అజారుద్దీన్, గౌస్, బంటు శ్రీను, అబ్దుల్లా, మస్తాన్, భాష, జాన్‌రెడ్డి, జానకిరామ్‌రెడ్డి, శరత్, ఇమ్రాన్, శేఖర్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ రైతులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కాలువలో తవ్వకాల్లో భూమి కోల్పోతున్న 22 మంది బ్రాహ్మణ వెల్లంల, ఎల్లారెడ్డిగూడెం గ్రామం రైతులకు తహసిల్దార్ పులి సైదులుగౌడ్, నాయబ్ తహసిల్దార్ మురళీమోహన్ చేతుల మీదుగా సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు.

తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా షేక్ మదార్



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం యువత రాష్ట్ర కార్యదర్శిగా షేక్ మదార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిల్లంచర్ల గోపికృష్ణ, కార్యదర్శులుగా క్రాంతికుమార్, దైవరాజులు ఎంపిక అయ్యారు. తమ నియామకానికి కృషి చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాంచందర్‌కి, మిర్యాలగూడ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల ధర్నా



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇండ్ల స్థలాల కోసం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న జాతకు సంఘీభావంగా సోమవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ముందు ఇండ్ల స్థలాల కోసం ప్రజా సంఘాలు ధర్నా నిర్వహించాయి. సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న పేదవాడు సొంతటి కల కలగానే మిగిలిపోయిందని చెప్పారు. పేదవాడి పక్షాన తెలంగాణలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, పక్క గృహాలు నిర్మించాలని, సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకొనే ఆర్థిక స్తోమత లేని వారికి గ్రామాలకు అయితే ఐదు లక్షలు మున్సిపాలిటీ పది లక్షల తక్షణమే ప్రభుత్వం ప్రకటించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జాత కొనసాగుతున్నదన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని లేకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై మూడో తేదీన అన్ని కలెక్టరేట్ కార్యాలయాల ముందు వేలాది ప్రజానీకాన్ని సమీకరించి ప్రజా పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, సీఐటీయూ జిల్లా నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్ బావండ్ల పాండు, యాదగిరి, దేశిరం కార్మిక సంఘం మండల అధ్యక్షులు కందుకూరి రమేష్, పూలమ్మ రైతు సంఘం మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్‌నాయక్, బాబు నాయక్, వివిధ ప్రజాసంఘాల నాయకులు మల్లయ్య, కన్నెకంటి రామకృష్ణ, గోలి వెంకట్‌రెడ్డి, సోమయ్య, ఆశీర్వాదం, చారి తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్

స్థలం ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేయాలి

జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నకిరేకల్ : సొంత స్థలం ఉన్న వారికి ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇనుము సిమెంటు ఇసుక ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రభుత్వం ఇస్తానన్న రూ మూడు లక్షలు సరిపోయే పరిస్థితి లేదన్నారు. ఇంటి నిర్మాణం కోసం మూడు నుండి ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, పుట్ట సత్తయ్య, టౌన్ కమిటీ సభ్యులు బహు రోజు ఇందిర, ఏర్పుల తాజేశ్వర్, పన్నాల శశికళ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గింజల లక్ష్మి, గురుజ స్వరూప, అక్కెనపల్లి సైదులు, గంధ మల్ల బాలస్వామి, మరి బక్కయ్య పాల్గొన్నారు.



చిట్యాలటౌన్

చిట్యాలటౌన్ : అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో సోమవారం స్థానిక తహసిల్దార్ జె.శ్రీనివాస్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, కోనేటి రాములు ,రూపని ఇద్దయ్య, దూడల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రూఫ్-4 కు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జూలై 1న నిర్వహించే గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై పూర్తి అవగహనతో సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉద యాదిత్య భవన్‌లో గ్రూప్-4 పరీక్షా కేంద్రాల రూట్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, లైజన్ అధికారులతో గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు 188 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 53,123 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. జులై 1 న జరిగే పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు నిర్వహించనున్నట్టు చెప్పారు. టీఎస్‌పీఎస్‌సీ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్స్, లైజన్ ఆఫీసర్లు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ముందుగా కేటాయించిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షా కేంద్రంలో కనీస వసతులు త్రాగు నీరు,విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్‌లు, ఫర్నిచర్, టాయి లెట్‌లు, సీసీ కెమెరాలు పనితీరును పర్యవేక్షించాలన్నారు. అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లను ఇచ్చే సమయంలో అభ్యర్థులకు బబ్లింగ్ విధానంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బబ్లింగ్లో ఏ మాత్రం పొరపాటు జరిగినా పరిగణలోకి తీసుకోవడం జరగదన్న విషయాన్ని, ఓఎంఆర్ షీట్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చడం జరగదని ఇన్విజి లేటర్‌లు అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఉర్దూ మీడియం అభ్యర్థులకు ప్రత్యేకంగా గదిలో సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్ష రోజున పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, జీరాక్స్ కేంద్రాలు మూసి వేయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను తనిఖీ చేసి పంపించాలని, మహిళా అభ్యర్థులను తనిఖీ చేయడానికి మహిళలను నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు, ఆర్‌డీఓలు చెన్నయ్య, గోపి రాంనాయక్, డీఎస్పీలు, రూట్ ఆఫీసర్‌లు, లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.



సేవలో లయన్స్ క్లబ్ సభ్యులు ముందు

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- సేవా కార్యక్రమాలతో మిర్యాలగూడకు పేరు తేవాలి
- ఎమ్మెల్యే భాస్కర్‌రావు
- ఘనంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాజసేవల్లో లయన్స్ క్లబ్ సభ్యులు ముందుంటారని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక వైష్ణవి గ్రాండ్ హోటల్‌లో లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లయన్స్ క్లబ్స్ మిర్యాలగూడ, లయన్స్ క్లబ్ తరుణ లయన్స్ క్లబ్ భాస్కర కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు తాను సంపూర్ణంగా సహకరిస్తారన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసిన ఘనత ఉందని శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. సేవా కార్యక్రమాలతో మిర్యాలగూడకు పేరు తేవాలన్నారు. ఏరియా జిఏటీ టీడర్ భీమయ్య జగిని నూతన మిర్యాలగూడ, తరుణ, భాస్కర క్లబ్స్ అధ్యక్షులుగా కర్నాటి రమేష్, క్యామా వెంకటేశం, జి. చంద్రకళ లతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, క్లబ్స్ అధ్యక్షులు కే.అనంతరెడ్డి, భాగ్యలక్ష్మి, పి. రవీందర్ రెడ్డి, పీడీజీలు ఎం. రామానుజాచార్యులు, కేఎన్. ప్రసాద్, ముఖపాటి వెంకటేశ్వరరావు, మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) మాశెట్టి గీత, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు కోల సైదులు ముదిరాజ్, రంగా శ్రీధర్, మురహరి, కొనతం కృష్ణారెడ్డి, డాక్టర్ మువ్వా రామారావు, సాదినేని శ్రీనివాసరావు, పైడిమర్రి నరసింహారావు, హర్షిత హాస్పిటల్స్ చైర్మెన్ కుటాల రాంబాబు, ఎంఈఓ మాలోతు బాలాజీ నాయక్, నరేందర్‌బాబు, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి రంగ లింగయ్య ఉపాధ్యక్షులు గుడిపాటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు గార్లపాటి ధనమల్లయ్య, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

లయన్స్ క్లబ్ మిర్యాలగూడ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఖాజా హామీదుద్దీన్, సీనియర్ జర్నలిస్టు ఎండి. అస్లంలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్, రీజియన్ చైర్మెన్ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్), లయన్స్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు కనీస వేతనాలు చెల్లించాలి

- చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రంలో పనిచేస్తున్న 2,500 మంది పశుమిత్రులకు కనీస వేతనాలు నిర్ణయించాలని తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం సామూహిక నిరాహార దీక్ష చేశారు. ఈ దీక్షను ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. ప్రభుత్వం డ్వాక్రా సంఘాలలో చురుకైన మహిళలను గుర్తించి ట్రైనింగ్ ఇప్పించి పశు వైద్య శాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు, గొర్రెలకు, మేకలకు, గేదెలకు, ఇతర మూగ జీవరాశులకు అనేక రకాల వైద్య సేవలు చేస్తున్న వీరికి ఎలాంటి వేతనం లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల, గేదెల, గొర్రెల, మేకల, కోళ్లకు, కుక్కల తదితర జంతువులకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్, టీకాలు వేయడం శాస్త్ర చికిత్సలు, గాలి కుంట వ్యాధి, నీలి నాలిక వ్యాధి, పోచమ్మ వ్యాధి, దొబ్బి వ్యాధి, తదితర జబ్బులకు మందులు వేస్తూ రైతులకు చేదోడు వాదోడిగా ఉన్నారన్నారు. పశు మిత్రలలో మెజారిటీగా అణగారిన వర్గాల మహిళలేనని వీరికి వేతనాలు లేకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. పశు మిత్రలకు ప్రభుత్వం కనీస వేతనం నిర్ణయించాలని అప్పటివరకు ఆశా వర్కర్స్ మాదిరిగా పారితోషకాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డు, యూనిఫాం, ప్రమాద బీమా, పిఎఫ్ ఈఎస్ఐ,టిఏ, డిఏలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. దీక్ష అనంతరం అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పసుమిత్రల వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పచ్చిపాల మనిషా, అండెం సునీత, జిల్లా నాయకులు కొండా శ్రీదేవి, సిహెచ్. దుర్గ భవాని, వై. సరిత, ఎస్.సంధ్య, విజయ, దుర్గ, ఎస్. సుమలత, కవిత, మాధవి, కవిత, వాణి, మమత, కృష్ణవేణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయ్

- విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ కొనసాగించ లేదని, ప్రభుత్వ పునాదులు కూలిపోతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్యా రంగంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఒకానొక సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పోలీసుల మధ్యలో స్వల్పంగా తోపులాట జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులు చదువులు ఎలా కొనసాగుతారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రయివేట్ ఫీజులు అడ్డగోలుగా వసూలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఫీజులు స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఎక్కడా కూడా యూనిఫామ్‌లు అందివ్వలేదని ఆరోపించారు. ఇంటర్ కళాశాలలో, కేజీబీవీలు, గురుకులాలో ఒక్కపుస్తకం ముద్రించి కళాశాలలకు పంపలేదని తెలిపారు. 24 వేల టీచర్ పోస్టులు, 12 వేల లెక్చరర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని అధ్యాపకులు, పాఠ్యపుస్తకాలు లేకుండా చదువులు ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. గురుకులాలలో, హస్టల్స్, నిధులు లేవు నాణ్యమైన భోజనం, ఇతర సౌకర్యాలు సరిగ్గా లేవని పేర్కొన్నారు. తెలంగాణలో యూనివర్శిటీలలో పాలనంతా అస్థవ్యస్థంగా మారింది. అవినీతి పెరిగింది. దీనికి నిదర్శనం తెలంగాణ యూనివర్శిటీ అన్నారు. బిసీ వసతిగృహాలకు ఆన్‌లైన్ పద్ధతిలో ప్రవేశాలు జరిపే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని, పాత పద్ధతిలో ప్రవేశాలు నడిపించాలని డిమాండ్ చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని లేనిపక్షంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్, సహయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, బుడిగ వేంకటేష్, కొరె రమేష్, రవిందర్, జగదీశ్, జగన్, వదూద్, సంపత్, శంకర్, సాయి, రవి, అఖిల్, ఉపేందర్, తరుణ్, రాహుల్, రంగనాయక్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు లేని తెలంగాణాను నిర్మిద్దాం

- చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి
- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మాదకద్రవ్యాలు లేని తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా అన్నారు. మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని నాగార్జున కళాశాలలో, మిషన్ పరివర్తన, నాషా ముక్త భారత్ అభియాన్‌లో సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గోడ ప్రతులు, కరపత్రములు, సంతకముల సేకరణ, మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మత్తు, గంజాయి, మత్తు ఇంజెక్షన్లకు యువత బానిస కాకూడదని, వాటి వల్ల దుష్పలితాలు ఉంటాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు అవగాహన కల్గినప్పుడే చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. వీటి బారిన పడిన వారి కోసం డి - అడిక్షన్ సెంటర్ ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో న్యూ హెహాప్ స్వచ్ఛంద సంస్థ చిట్యాలలో ఉచిత డి-అడిక్షన్ సెంటర్‌ని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు ఎక్సైజ్ పరింటెండెంట్ చాణిక్య, నిహారికా, మెడికల్ ఆఫీసర్, పట్టణ సిఐ నాగ దుర్గా ప్రసాద్, సీఐ శ్రీనివాస్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సిడిపిఓ నిర్మల, మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధులశాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, శ్రీహరి, వెంకట్‌రెడ్డి, ఎన్జి కాలేజీ వైస్ ప్రిన్సిపల్ మునీర్, పిడి మల్లేశ్ యాదవ్, ఎన్‌సీసీ, ఎన్ఎస్-ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సమసమాజ నిర్మాణం

నవతెలంగాణ-పెద్దవూర



విద్యతోనే సమసమాజం నిర్మాణం జరుగుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుసిరెడ్డి పాండు రంగారెడ్డి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం తిరుమలగిరి మండలంలోని రంగుండ్ల, కొంపల్లి, యల్లాపురం, తండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆయన బ్యాగుల పంపిణీ చేసి మాట్లాడారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. అనంతరం పాండు రంగారెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మండల విద్యాధికారి తరి రాము, సర్పంచులు లీలావతి కోట్య నాయక్, కాంసాని శ్రీనివాస్‌రెడ్డి, బిక్షా నాయక్, ప్రభావతి సంజీవరెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బాబురావు నాయక్, నాయకులు బుర్రి రాంరెడ్డి, వజ్జా ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, తిక్కనబోయిన వెంకన్న, అంజిరెడ్డి, పంచ కృష్ణరెడ్డి, లక్ష్మారెడ్డి, ముస్తప్పా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రెగ్యులరైజేషన్ కోసం జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం కాంట్రాక్ట్ అధ్యాపకులు విశ్వవిద్యాలయ ముఖద్వారం వద్ద తమ నిరసన తెలియజేశారు. ప్రభుత్వంపై తమ పూర్తి విశ్వాసాన్ని ప్రకటిస్తూ గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నినదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్షమయ్య, డాక్టర్ అమరేందర్, శ్రీధర్, శంకరాచారి, శ్రీనివాస్, డాక్టర్ రమేష్, డాక్టర్ చింత శ్యామ్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ కోదాడరూరల్

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని, ప్లాస్టిక్ రహిత వస్తువుల వాడకాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు లు కోరారు. పట్టణంలో ఏఐఎంసీటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బయోడీ గ్రేడ్ వస్తువుల స్టోర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణం కలుషితం అవుతున్నదని, దీనిని నివారించాలంటే ప్లాస్టిక్ రహిత వస్తువుల వాడకాన్ని ఎంకరేజ్ చేయాలన్నారు. ఈ దిశగా ఏఐఎంటీసీ చేస్తున్న ప్రయత్నాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, అనంతారపు బ్రహ్మం, ఈదుల కృష్ణయ్య, షేక్ రహీమ్, సంస్థ చైర్మన్ ఎం డీ షరీఫ్, సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ జానీ, మార్కెటింగ్ సిబ్బంది ఉదయ్, అలి, రామకృష్ణ, రామరాజు పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో మాదిగలకు అధికశాతం సీట్లు కేటాయించాలి

- టీఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి చింతాబాబు మాదిగ

నవతెలంగాణ కోదాడరూరల్

రాబోయే ఎన్నికల్లో మాదిగలకు అధికశాతం సీట్లు కేటాయించాలని టీఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులో జరగబోవు రాజ్యాధికారంలో మేమెంతో మాకు అంత వాటా బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రానున్న ఎన్నికల్లో మాదిగల జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు 13 ఎమ్మెల్యే, 2 ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం కేసీఆర్ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అసెంబ్లీసాక్షిగా మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.డప్పు, చెప్పు వృత్తిదారులకు వెంటనే రూ.2 వేల పెన్షన్ ప్రకటించి ప్రతి నియోజకవర్గానికి పదివేల మందికి దళితబంధు పథకాన్ని అమలు చేయాలన్నారు. సొంతస్థలం ఉన్న దళితులు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.10 లక్షలివ్వాలని కోరారు.అనేక డిమాండ్ల సాధనకై ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలొచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గఅధ్యక్షులు బచ్చలకూరినాగరాజు,పందిఏసు,పిడమర్తిబాబురావు,సోమపొంగు. వెంకయ్య, పంది.వేణు,కర్ల.సతీష్, శ్రీకాంత్, గోపి, చింటూ తదితరులు పాల్గొన్నారు.



భవననిర్మాణ రంగకార్మికులకు పెద్దజబ్బులకు రూ.5 లక్షలివ్వాలి

నవతెలంగాణ-మఠంపల్లి

భవన నిర్మాణ కార్మికులకు నిర్వహిస్తున్న సంపూర్ణ ఆరోగ్య పరీక్షలలో వెలువడిన పెద్ద జబ్బులకు ప్రభుత్వమే రూ.5 లక్షలు కార్పొరేట్ వైద్యం అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం స్థానిక సువార్త దేవాలయ ఆవరణలో భవన,ఇతర నిర్మాణ కార్మికులకు కార్మికశాఖ సహకారంతో సీఎస్సీ హెల్త్ కేర్ నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని పరిశీలించి మాట్లాడారు. వెల్ఫేర్ బోర్డు నిధులతో కార్మికులకు 50కి పైగా ఉచిత సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు.పేదలకు పెద్దజబ్బులకు రూ.5 లక్షలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్సీ హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ రామావత్ శ్రావణ్ కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ నజీర్‌ఖాన్, మెడికల్ టీం సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు జెడ్ బాలశౌరిరెడ్డి, అమరారపు వెంకటేశ్వర్లు, సుజాత, కృష్ణ,నాగుల్, మేర నాగరాజు,హుస్సేన్, ఉమాదేవి, పద్మా, వీరమ్మ ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధికి కేటాయించాలి

- లంబాడీ హక్కులపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోటియానాయక్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధికి కేటాయించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోటియానాయక్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక తిరుమల ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులపై కక్షపూరిత ధోరణి అవలంబిస్తూ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆరోపించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను గిరిజనులకు అందకుండా ఉపాధి రాజకీయ ఆర్థిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.పోడు భూములకు పట్టాలు గిరిజనులకు అందజేయాలని విద్యా ఉద్యోగాల్లో గిరిజన 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇండ్లు లేని గిరిజన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం సరికాదని, వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 10శాతం రిజర్వేషన్లు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ చేర్చి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయించాలని సూచించారు. తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి 50 లక్షల అభివృద్ధి నిధులను విడుదల చేయాలన్నారు. 25 ఏండ్లుగా లంబాడీ హక్కుల పోరాట సమితి సుదీర్ఘ పోరాటం చేసిందని తండాలను పంచాయతీలుగా గుర్తించడంలో లంబాడి హక్కుల పోరాట సమితి కృషి ఎనలేనిన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రమేష్ నాయక్, మంగ్లీనాయక్, భీమానాయక్, బాలాజీనాయక్, గోవిందనాయక్ ,రవినాయక్, బాలునాయక్,స్వామి నాయక్,మోహన్, సైదులు, వెంకన్నరాము, రాంప్రసాద్, రాజు,వెంకటరమణ,భిక్షంనాయక్ పాల్గొన్నారు.



డీవీ.కృష్ణ ఆశయాలపై పోరాడుదాం

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాపంథా మార్గదర్శి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డీవీ.కృష్ణ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య గొడ్డలి నర్సయ్య కోరారు.సోమవారం మండలకేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞానకేంద్రంలో ప్రథమవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ మేరకు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి, ప్రజాపంథా మార్గనిర్దేశకుడు డి వెంకటకృష్ణ (డివికె) జూన్ 26 ,2022లో క్యాన్సర్‌తో అమరత్వం చెందారన్నారు..రాష్ట్ర అధ్య క్షునిగా, ఆలిండియా ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి, కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారన్నారు.ఆయన ఉద్యమస్ఫూర్తితో ప్రజా, కార్మిక వ్యతిరేకవిధానాలపై పోరాటాలు నిర్వహించి,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, లింగయ్య, వెంకన్న,గంగమ్మ, వీరయ్య,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



రూ. లక్ష రుణమాఫీని ఒకే విడతలో అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని ఒకే విడతలో అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేండ్లు గడుస్తున్నా ప్రభుత్వం నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతాంగం ఇబ్బందులు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ కాకపోవడంతో రైతాంగానికి కొత్తగా రుణాలు బ్యాంకులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2018లో రైతులకు రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు.ఈ రుణమాఫీని 4 వార్షిక విడతల్లో మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. 2014 ఏప్రిల్ ఒకటి నుండి 2018 డిసెంబర్ 11 మధ్య రుణం పొందిన వారికి రూ.21,557 కోట్లు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించారన్నారు.మొదటి విడత 25 వేల లోపు రుణం5.83 లక్షల మంది రైతులకు రూ.1,198 కోట్లు ఇచ్చి ఒకే విడత రుణమాఫీ చేయడంతో పాటు మిగిలిన రుణం నాల్గో విడతలు మాఫీ చేయబోతున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. 50 వేల లోపు రుణాలు ప్రభుత్వ నిధులు జమ చేసిందని 2018 -19 నుండి 2023- 24 వరకు బడ్జెట్‌లో గాని రివైజ్డ్ చేసిన బడ్జెట్‌తో సహా రూ.16,261 కోట్లు కేటాయించిందన్నారు.ప్రభుత్వం చెప్పిన ఐదవ విడత 2023 -24తో ముగిసిపోతుందని గుర్తుచేశారు.ఇప్పటివరకు ఉన్న రైతుల రుణమాఫీ బాకీ కి ఒకే విడత గా ప్రభుత్వం విడుదల చేసి రైతులను రుణముక్తిని చేయాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు.వారి రుణాలను తిరగరాసి బుక్ అడ్జస్ట్మెంట్ చేస్తున్నారని తెలిపారు. రైతులు వారి అంచనా ప్రకారం రూ.20 వేల కోట్లు అధిక వడ్డీలకు ప్రైవేటు రుణాలు తెచ్చి వ్యవసాయ పనులు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మాఫీలో మొత్తం 40.66 లక్షల మంది రైతులు రూ.21,557 కోట్లు బాకీ ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించిందన్నారు.ప్రభుత్వం గుర్తించిన మేరకు రైతుల రుణమాఫీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వ్యవసాయం కోసం నగలు తాకట్టు పెట్టిన వారికి కూడా లక్ష లోపు మాఫీ చేస్తామని ప్రభుత్వం జీవోలో పేర్కొందని దాన్ని అమలు చేయాలని కోరారు. వానాకాలం పంట సాగు చేస్తున్న వారికి రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, విద్యారంగంపై ప్రభుత్వాలకు చిన్నచూపు తగదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు.సోమవారం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని వందలాది మంది విద్యార్థులతో కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 14 రోజులు కావస్తున్నా ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ జరగలేదన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సంక్షేమవసతి గృహాలకు పక్కా భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో, ఇరుకుగదులలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వసతిగృహాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలన్నారు.పదినెలలుగా విద్యార్థులకు అందజేయాల్సిన మెస్,కాస్మోటిక్ బిల్లులు అందలేదని, ప్రభుత్వం మాత్రం బడ్జెట్ విడుదల చేశామని గొప్పలు చెప్తుందని విమర్శించారు. ట్రెజరీలో మెస్‌బిల్లులు ఆగడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు.పెరిగిన నిత్యావసర ధరలు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వేలాది రూపాయలు అక్రమంగా విద్యార్థుల దగ్గర నుండి దండుకుంటున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, శ్రీనునాయక్, వినయ్, మహేష్, నరేష్,నవీన్, సురేందర్, రవిచరణ్, అరుణ్ గోపి,కవిత, స్వప్న, జ్యోతి, మహేశ్వరి, అరుణ, సౌజన్య శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మొదటి తేదీనే పెన్షన్ చెల్లించాలి

- ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.సీతారామయ్య

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ప్రతినెలా మొదటి తేదీనే పెన్షన్ అందజేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య డిమాండ్ చేశారు.ఈ విషయమై సోమవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రెండు డీఆర్‌లను మంజూరు చేయాలని, కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని కోరారు.రెండో పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు .సమాజంలో రిటైర్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లకు సరైన సమయంలో పెన్షన్ రాకపోవడంతో కనీసం మెడిసిన్ తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, జిల్లా కోశాధికారి ఎస్‌కే.హమీద్‌ఖాన్, మండల అధ్యక్ష కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుధాగాని నాగేశ్వరరావు, నాయకులు సురేందర్‌రెడ్డి,వెంకటేశ్వర్లు, కృపాకర్‌రెడ్డి,గట్ల సోమయ్య, సదాశివరావు,రాంరెడ్డి, వీరభద్రయ్య వీరయ్య లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఏకకాలంలో రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు.సోమవారం రైతుసంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీని ఏకకాలంలో చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ మాఫీ చేయలేదని విమర్శించారు. వెంటనే అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సుమారు 75 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరే రుణమాఫీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలోని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.అనంతరం తహసీల్దార్ వాసిమల్ల సరితకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల.నగేష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, రైతుసంఘం నాయకులు కుంకు తిరుపతయ్య, కట్టమధు, నీలా రామ్మూర్తి, అనేగంటి మీనయ్య, మచ్చ సోమయ్య, బొల్లెపల్లి శ్రీను,ఎస్‌కె.జాని,గుర్రంఏసు, జె.వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో...



పాలకవీడులో..

పాలకవీడు: రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.తహసీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాతూరు శ్రీనివాసరావు,సీఐటీయూ జిల్లా నాయకులు కందగట్ల అనంతప్రకాష్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పగడాల మట్టేష్, రైతునాయకులు ఎర్రడ్ల మల్లారెడ్డి, ఆర్లపూడి వీరభద్రం, గుర్రం ధనమూర్తి,మాతంగి ఏసురత్నం, మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య, కొండా పెద్దఎల్లయ్య, కీసర మల్లయ్య, చాపలమల్లయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పంట రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని రైతుసంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతు రుణమాఫీని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ధూళిపాల ధనంజయనాయుడు పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, కందుల వెంకటేశ్వర్లు,ఎల్లావుల రమేష్,ఉమా, సుందరి పద్మ,శ్రీనివాసరెడ్డి,జడ శ్రీనివాస్,దొంతగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు భారీ షాక్

నవతెలంగాణ-చివ్వెంల

తనతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నామని మండలకేంద్రానికి చెందిన యువ నాయకుడు నంద్యాల నరేష్‌రెడ్డి తెలిపారు.సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఓట్లేసి గెలిపించిన ఉద్యమకారులను మంత్రి జగదీశ్‌రెడ్డి పక్కన పెట్టి ఓటువేయని నాయకులను తన పక్కన పెట్టుకున్నారని తెలిపారు.మంత్రిని ఓడించే వరకు కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 300మంది నాయకులు, గ్రామపంచాయతీ వార్డుసభ్యులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు పెద్ది రెడ్డి రాజా, నంద్యాల సోమిరెడ్డి,



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని ఏపూర్ జెడ్పీహెచ్ ఎస్ 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నెమ్మికల్ గ్రామంలోని దండు మైసమ్మ ఆలయం వద్ద గల మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు.17 ఏండ్ల తరువాత విద్యార్థులు, ఉపాధ్యయులు కలుసుకొని గత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆనాటి విద్యార్థులు శాలువలతో ఘనంగా సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,పుప్పాల మల్లయ్య,పజ్జూరి భిక్షం, పచ్చిపాల మల్లయ్య,డేగల సత్యనారాయణ,శంకర్,లాలు, తమిమ్ సుల్తానా లతో పాటు పూర్వ విద్యార్థులు లింగయ్య, ఉపేందర్, మల్లేష్,లింగయ్య, రాము,రఘుపతి,బిక్షం, లలిత,కరుణ,గౌతమి,శోభ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మట్టపల్లి దేవాలయ హుండీల ఆదాయం రూ.22.45లక్షలు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని మట్టపల్లిలో గల శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో హుండీల ఆదాయం సోమవారం లెక్కించారు.22 లక్షలా 45 వేలా 150 రూపాయలు సమకూరినట్టు కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ తెలిపారు. ఆలయంలో పలుచోట్ల పెట్టిన హుండీలలోని ఆదాయం లెక్కించామన్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయ సహాయ కమిషనర్‌మహేందర్, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్,చెన్నూరు మట్టపల్లిరావుల సమక్షంలో జరిగిందని తెలిపారు.



అధికఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలుచేస్తున్నాయని టీడీపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి సోమవారం నరేందర్‌గౌడ్ అన్నారు.ఈ మేరకు ఎంఈఓ సైదానాయక్ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకాలు ఫీజులు షఉస్ తదితర రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యా హక్కుచట్టం అమలు చేయడం లేదన్నారు.నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.మాజీ ఉస్మానియా వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టును ప్రభుత్వం బహిర్గతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామజోగి, ఎలుక సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ఎఫ్ఎల్సీ

- ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్దేశించిన సమయానికి ఎఫ్ఎల్సీ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఇన్‌చార్జి కలెక్టర్ డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి పాటిల్ హేమంత కేశవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈసీఐఎల్ ద్వారా జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాలను పటిష్టంగా ఎఫ్ఎల్సీ పూర్తి చేయడం జరిగిందనిన్నారు.జూన్ 12 నుంచి 25 వరకు జరిగిన ఓటింగ్‌యంత్రాల ఎఫ్ఎల్సీ నిర్వహణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు.బ్యాలెట్ యూనిట్లు 25 14, కంట్రోల్ యూనిట్లు 1948, వీవీ ప్యాడ్స్ 1915 జిల్లాకు వచ్చాయన్నారు.ఈ నెల 12 నుంచి 25 వరకు బ్యాలెట్ యూనిట్లు 24 65 ,కంట్రోల్ యూనిట్లు 1941, వీవీ ప్యాడ్లు 18 93 ఎఫ్ ఎల్ సి చేశామని పరిశీలనలో భాగంగా బ్యాలెట్ యూనిట్లు 49, కంట్రోల్ యూనిట్లు 07 ,వి విప్యాడ్స్ 22 లను డిఫాల్ట్ గా గుర్తించడం జరిగిందని తెలిపారు.

బుడిగ వెంకటేశ్వర్లుకు ఘననివాళి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్లకు చెందిన ప్రముఖ ఉపాధ్యాయుడు బుడిగ వెంకటేశ్వర్లు మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీపీఐ రాష్ట్ర నాయకులు, గీతపనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు.సోమవారం ఆయన వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయవృత్తిలో అంకిత భావంతో పనిచేసే వారని తెలిపారు. తోటి ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు మధ్య వారధిలా పనిచేశారని కొనియాడారు.పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉద్యమంలో కీలకపాత్రం పోషించారన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత శాంతి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీఎల్,ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జాతీయ సమితి సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, సీపీఐ జిల్లా నాయకులు ధూళిపాళ ధనుంజయనాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకలరాజు శ్రీను, నేరేడుచర్ల మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటీయూసీ పట్టణఅధ్యక్షుడు ఎస్‌కె.మదార్, రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి కటికోలవెంకన్న పాల్గొన్నారు.



మూడురోజుల పాటు నీటిసరఫరా నిలిపివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

పైపులైను లీకేజీ మరమ్మతుల పనుల కారణంగా సూర్యాపేట కోదాడ నియోజకవర్గంలోని 188 ఆవాసాలకు నీటిసరఫరా నిలిపివేయబడునని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇమాంపేట 95 ఎంఎల్‌డీ నీటిశుద్ధికేంద్రం పరిధిలో అవంతిపురం నుండి ఇమాంపేట 1.20 ఎమ్‌డియ పైపులైను లీకేజీ మరమ్మతు పనులు చేస్తున్న కారణంగా నేటి నుండి ఈనెల 29వ తేదీ (03 రోజులు) వరకు మంచినీటి సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.కావున ఇమాంపేట నీటిశుద్ధి కేంద్రం పరిధిలోని సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలకు, సూర్యాపేట, కోదాడ నియోజక వర్గంలోని 188 ఆవాసములకు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోగలరని కోరారు.

తులసిచెందుపై బెదిరింపులు సమంజసం కాదు

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్వతంత్ర జర్నలిస్టు సామాజిక విశ్లేషకురాలు తులసి చెందును చంపేస్తామని ఫోన్‌లో బెదిరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని రాజ్యాంగ ప్రాథమికహక్కులు కాపాడాలని మాజీ సర్పంచ్ క్రాంతినికేతన్ మీడియా అధినేత సుంకర క్రాంతికుమార్ అన్నారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.స్వతంత్ర జర్నలిస్టుగా దేశస్థాయిలో జరుగుతున్న పరిణామాలు సమాజంలో జరుగుతున్న దురాగతాలను హింసను ప్రశ్నిస్తూ సోషల్‌మీడియా వేదికగా తన భావప్రకటన స్వేచ్ఛను వెలువరిస్తున్న స్వతంత్ర జర్నలిస్టు తులసి చందుకు తమ సంస్థ తరపున సంపూర్ణమద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు.బెదిరింపులు,హత్యలతో నిజాలను ఆపడం ఎవరి తరం కాదన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పెన్షనర్లు వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో లక్షల రూపాయల బిల్లులు చెల్లించాల్సి వస్తుందని, ఒకటవ పీఆర్సీ సిఫార్సులకు అనుగుణంగా పెన్షనర్ల మూలవేతనం నుండి 19శాతం మినహాయించి, పూర్తిస్థాయిలో ఈహెచ్ఎస్ అమలుచేయాలన్నారు. రెండో పీఆర్సీని జులై 1, 2023 నుండి అమలుపరిచి ఐఆర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి శంకరయ్య, కానుగుల వెంకటయ్య, ముటుకులోజు పాండురంగాచారి, బాతరాజు అంజయ్య, బక్క బుచ్చయ్య, రాజయ్య, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేఖల ఆనందం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈదుల కంటి ధర్మారెడ్డి, కొండయ్య, నరసింహారెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, మల్లయ్య, వెంకటేష్, ప్రమీల ,లక్ష్మయ్య, రామిరెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పెండింగ్ లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆలేరు ఎస్టిఓ పరిధి అధ్యక్షులు చింతకింది మల్లయ్య ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు కోశాధికారి వంగపల్లి మల్లేషం సోమవారం తహసిల్దార్‌కు వినతిపత్రంఅందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రిటైర్డ్ ఎమ్మార్వో ఎంఈఓ ముడుంబై మోహనచార్యులు ఉపాధ్యాయులు సాగర్ ,ఆరేయాదగిరి తదితరులు ఉన్నారు.

ఆలేరుటౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంతి ఉద్యోగులకు, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ , ఆలేరు పట్టణంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద, రాష్ట్ర ,జిల్లా కమిటీల ఆదేశాల మేరకు, విశ్రాంత ఉద్యోగులు డిప్యూటీ తాసిల్దారు ఎండి. ఇద్రిస్ కి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిహెచ్.మల్లయ్య, పరి గేల రాములు, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి , రాజయ్య మధుసూదన్ ,వెంకటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, జగన్మోహన్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ప్రశాంత్

నవతెలంగాణ-చౌటుప్పల్



లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా నూతన అధ్యక్షునిగా కటకం ప్రశాంత్, కార్యదర్శిగా కొసనం రాంరెడ్డి, కోశాధికారిగా తిరందాసు జగన్‌లను సోమవారం లయన్స్ క్లబ్ కార్యాలయ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ తీగల మోహన్‌రావు నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఏర్పడిన ఏడు సంవత్సరాల్లో ఉచిత కంటి ఆసుపత్రి, పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యారాల ప్రభాకర్‌రెడ్డి, కాసుల వెంకటేశం, దాచేపల్లి ప్రకాశ్, గోశిక కరుణాకర్, మొగుదాల రమేశ్‌గౌడ్, నాంపల్లి రమేశ్, ఉప్పు అంజనేయులు, డాక్టర్ అవ్వారు శ్రీనివాస్‌ప్రసాద్, సిలివేరు మంగయ్య, పోలోజు రాజుచారి, శ్రీనివాస్‌చారి, చింతల తిరుమల్‌రెడ్డి, ఎమ్‌డి.అత్తార్‌పాషా, మూల రాజు, కామిశెట్టి భాస్కర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీపీఓ

నవతెలంగాణ- వలిగొండరూరల్



మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని సునంద, మండల ఎంపీడీఓ లెంకల గీతారెడ్డిలు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ భవనం నూతనంగా నిర్మించిన ప్రత్యేక గదులను పర్యవేక్షించారు.అనంతరం సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక సింగిల్ విండో డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి,పోచంపల్లి ఎంపీఓ మజీద్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, హేమలత, వార్డు మెంబర్లు కునపూరి శ్రీశైలం, దంతూరి నరేష్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులను కలిసిన మార్కెట్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సోమవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి లని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఆమె సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్, మోత్కుపల్లి జ్యోతి, వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, ఉమ్మడి రామ్ రెడ్డి, కమిటీ సభ్యులు పాశికంటి శ్రీనివాస్, కుండే సంపత్, పత్తి వెంకటేష్, కోరుకొప్పుల కిష్టయ్యగుంటి. శ్రీశైలం, భూషణ్ వెంకటేష్ , మరల నాగరాజు, గొట్టిపర్తి బాలరాజు, గగులోతి మూతిరాం, ఎగిడి అశోకు, ఉప్పలాంచి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్కంపల్లిలో ఎన్సీడీ హెల్త్ క్యాంప్

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో సోమవారం డాక్టర్ తేజస్విని ఆధ్వర్యంలో ఎన్సీడీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. 60 మంది పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పద్మావతి, లక్ష్మి, ఆశాలు మంగమ్మ సంతోష,పద్మ ఊర్మిళ, చంద్రకళ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆన్‌లైన్ క్విజ్ పోటీలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. జిల్లా స్థాయి మహిళా కాంగ్రెస్ జిల్లా రివ్యూ సమావేశం నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కమిటీ సభ్యులతో,మండల కమిటీ మెంబర్లతో, బ్లాక్ ప్రెసిడెంట్లతో, పట్టణ కమిటీ మెంబర్లతో ఆన్లైన్ క్విజ్ ఛాంపియన్ కి ప్రతి ఒక్కరూ కమిటీలు, మొత్తం పూర్తి చేయాలనికోరారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కొడుదుల నగేష్, రాష్ట్ర కార్యదర్శులు జనగాం ఉపేందర్ రెడ్డి, బిర్లా ఐలయ్య , డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఆహ్వానితులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో నీలం వెంకట్ స్వామి, ఎజాజ్, సునీత శ్రీనివాస్, జిల్లా కమిటీ మేంబర్స్. మండల, బ్లాక్, పట్టణ అధ్యక్షులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

భువనగిరికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- భువనగిరి



హైదరాబాద్ నుండి రాత్రి 8 గంటల తర్వాత ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు జనగాం వరంగల్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు భువనగిరి బస్టాండ్ నుండి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం బస్ భవన్‌లో ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ విశ్వనాథ్ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తన మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాకోటి సంతోష్ పాల్గొన్నారు.

సింగిల్ విండో డైరెక్టర్‌కు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామ పరిధిలో గల చందుపట్ల బ్యాంకు సింగిల్ విండో డైరెక్టర్ భువనగిరి అబ్బయ్య అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం చందుపట్ల బ్యాంకు తరపున బ్యాంక్ చైర్మెన్ఎలిమినేటి మల్లారెడ్డి కే,30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బాలుగురి మసూదన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, పల్లేర్ల స్వామి, అంగడి బాలమ్మ, గంధమాల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, చింతల వెంకటరెడ్డి, నల్ల లక్ష్మి, బూరుగు సౌజన్య లక్ష్మారెడ్డి,పెద్దింటి మల్లారెడ్డి, సీఈఓ దంతూరి నరసింహ, సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

ఎన్ని ప్రభుత్వాలు మారినా మారని పేదల బతుకులు



బీబీనగర్

నవతెలంగాణ-బీబీనగర్

ఎన్ని ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన పేదల బతుకులు మాత్రం మారడం లేదని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నరసింహ అన్నారు. ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇవ్వాలని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని ఉండడానికి ప్రభుత్వ సొమ్ము 467 కోట్లతో ఢిల్లీలో ఇల్లు కడుతుంటే పేదలు నివసించడానికి ఎందుకు పది లక్షల రూపాయలు కేటాయించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి విధానాలు మార్చి స్థలం ఉండి ఇల్లు లేని ప్రతి పేదకుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ రమేష్ నాయక్, తెలంగాణ జిల్లా నాయకులు బండారు శ్రీరాములు, గ్రామపంచాయతీ వర్కర్ యునియన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, కళ్ళ గీతకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంలా సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు బండారు రాజు, బండి మల్లేష్, పాశం బాలయ్య, సిల్వేరు రమేష్, వ్యకాస నాయకులు అన్నపూర్ణ, కల్పన, గణేష్, సునీత, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం, ఇంటి



రామన్నపేట

నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నవారందరికీ ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్ అశోక్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ కనీసం ఉండటానికి ఇల్లు లేక అనేక మంది పేదలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గృహ లక్ష్మి పథకంలో అర్హులైన పేదలకు రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణంకు రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఎస్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, వైస్ ఎంపీపీనాగటి ఉపేందర్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి మిర్ ఖాజా అలి, సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, వ్యకాస సంఘం మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, మత్స్యకార్మిక సంఘం జిల్లా నాయకులు కందుల హనుమంతు, నాయకులు బల్గూరి



భువనగిరిరూరల్

అంజయ్య, గాదె నరేందర్, పిట్టల శ్రీనివాస్, ఎండి.రషీద్, వంగాల మారయ్య, రాసాల రమేష్, జంపాల మహేష్, బూడిద భిక్షం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం 5 లక్షలు, ఇవ్వాలని ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సీఐటీయూజిల్లా సహాయకార్యదర్శి మాయ కృష్ణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ డిమాండ్‌చేశారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇంటి స్థలం లేని పేదలకు 125 గజాల స్థలం కేటాయించి 5 లక్షల రూపాయలు వారికి నిర్మాణం కోసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ అన్నంపట్ల కృష్ణ, సీఐటీయూ నాయకులు బందెల ఎల్లయ్య, లక్ష్మయ్య, వ్యకాస నాయకులు



బొమ్మలరామారం

పల్లెర్ల అంజయ్య, సిల్వేరు ఎల్లయ్య, కొండపురం యాదగిరి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వడ్డెబోయిన వెంకటేష్ ,బొల్లెపల్లి కిషన్, రైతు సంఘం నాయకులు రాసాల వెంకటేష్, కొండా అశోక్, జీఎంపీఎస్ నాయకులు సబ్బురు చిన్న పోశయ్య, నరాల చంద్రయ్య, మద్యపురం బాల నర్సయ్య, గీత సంఘం నాయకులు మచ్చ భాస్కర్, జాంగిర్, చేనేత సంఘం నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి మాట మరచిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారంస్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెట్టుబడిదారులకు, భూస్వాములకు ప్రభుత్వ భూములను ఇస్తునానరని, పేదలకు ఉండడం కోసం 100 గజాల ఇల్లు ఇవ్వడానికి చేతులు రావడంలేదన్నారు. మండలంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ర్యకలశ్రీశైలం సల్లూరి కుమార్ పండుగ భారతం బోదాస్ నరసమ్మ పోచమ్మ పున్నమ్మ బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని రెవెన్యూ శివారులోని సర్వే నెంబరు 168 లో గల 28 ఎకరాల సాగుకు అనువైన ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు పంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు



యాదగిరిగుట్ట

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపుమేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూమిలేని పేదలు ప్రభుత్వ భూములు తమకు పంచాలని డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేగంటి ఎల్లయ్య,కాసరబాద సత్తయ్య,ఇంద్రకంటి యాదగిరి, కుంచాల రాంరెడ్డి,భీష్మాచారి,తొట్ల రాజు,శోభ,సైదమ్మ,సుగుణ శంకరమ్మ, మంజుల, చైతన్య,పాండమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : పేదలకుఇండ్లు,ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిచారు. ప్రతి కుటుంబానికి 125 గజాల స్థలాన్ని ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ,రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, వ్యకాస జిల్లా నాయకులు కలుకూరి రామచందర్,కొండే కిష్టయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా



వలిగొండ

ఉపాధ్యక్షుడు రాధారపు మల్లేశం,గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గాజుల ఆంజనేయులు చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి యాదగిరి, జీఎంపీఎస్ నాయకులు భీమనబోయిన జంగయ్య, వివిధ సంఘాల నాయకులు పలుసం లింగం కందగట్ల సాయి రెడ్డి బందారపు ధనంజయ రేపాక ముత్యాలు,చేగురి నగేష్, ఆరూరి నరసింహ కందుల శ్రీనివాస్ పోలేపాక జీడయ్య గుమ్మడి యాదిరెడ్డి ఉండాటి పాపయ్య మొగిలిపాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పేదలందరికి ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అందించాలని డిమాండ్‌చేస్తూ సోమవారం సీపీఐ(ఎం) మండలకమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దండుమల్కాపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో



చౌటుప్పల్

వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, వ్యవసాయ కార్మికసంఘం మండలకార్యదర్శి బొజ్జ బాలయ్య, నాయకులు చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, చీరిక అలివేలు, కొండె శ్రీశైలం, బోదాసు వెంకటేశ్, బాలనర్సింహ, బోయ యాదయ్య, లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాట ముత్యాలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ఇల్లు లేని పేదలకి ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కల సొంత ఇంటి నిర్మాణమన్నారు. పేదలు, కార్మికులు ఎంత కష్టం చేసినా పెరుగుతున్న ధరలతో కుటుంబం గడిచే



ఆలేరుటౌన్

పరిస్థితి లేదన్నారు. అర్హులైన వాళ్లందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, స్థలం ఉండి ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి ఐదు లక్షల ప్రభుత్వ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బబ్బూరి పోశెట్టి, రైతు సంఘం మండల అధ్యక్షులు నూకల భాస్కర్ రెడ్డి, హమాలీ యూనియన్ కార్యదర్శి చుక్కల వెంకటేశం ఆశా యూనియన్ నాయకురాలు సంగీత నాయకులు ,బి వెంకటేష్ ,ముత్యాలు,,రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : పేదలకు ఇండ్లు , ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ , మండల నిరు పేదల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు మాట్లాడుతూ పేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చే విషయంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు 9 ఏండ్లుగా తాత్సారం చేస్తున్నాయన్నారు. అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు , కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముట్టడికి కరీంనగర్ జిల్లా ఐద్వా అధ్యక్షురాలు కే. నాగమణి హాజరై ముట్టడికి మద్దతు తెలుపుతూ, మహిళలను ఉద్దేశించి



గుండాల

మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ ,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దూపటి వెంకటేష్ , ప్రజా సంఘాల పోరాట వేదిక పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు , రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్ , సిఐటియు మండల కన్వీనర్ సంఘీ రాజు ,సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోరిగాడి చంద్రశేఖర్ , డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చెన్న రాజేష్ , రైతు సంఘం నాయకులు పిక్క గణేష్ , బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ,కితావత్ లక్ష్మి , వడ్డేమాన్ బాలరాజు ,ఇండ్ల స్థలాల పోరాట కన్వీనర్ తీగల వెంకటేష్ ,మోరిగాడి మహేష్ ,మొరిగాడి అశోక్, కటకం సుదర్శన్ , ఎక్కాల్దేవ్ భాస్కర్ , అంది అంజయ్య , బండ శ్రీను ,ఎండి మతిన్, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : అర్హులైన నిరుపేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ(ఎం) అనుబంధ మండల ప్రజా సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ పల్లవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గుంటోజు శ్రీనివాసచారి మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని



సంస్థాన్‌నారాయణపురం

డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింత కాయల నర్సింహ,పిట్టరాములు, రైతు సంఘం నాయకులు కేసిరెడ్డి యాదవ రెడ్డి, సిఐటియు నాయకులు కొంగరి మారయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య మాట్లాడుతూ ..ఇండ్లు ,స్థలాలు లేని పేదలకు 125 గజాల స్థలం ప్రభుత్వ భూముల్లో కేటాయించి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ ,రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు, తలారి



తుర్కపల్లి

మాతయ్య, మండల కన్వీనర్ తూటి వెంకటేశం, గుండెబోయిన వెంకటేశం ,కసరబోయిన గోపాల్ ,యాదమ్మ ,పద్మ, మంజుల, లక్ష్మి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు వెంటనే భూమిని పంచాలి

నవతెలంగాణ భువనగిరిరూరల్

బొమ్మాయిపల్లి 11వ వార్డులో గల భూమిని బలహీన వర్గాలకు పంచాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ ఇంటి నివాస స్థలాల కోసం రెండేండ్లుగా పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు, కలెక్టర్ వెంటనే స్పందించి బలహీన వర్గాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, మహిళా సమాఖ్యా జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్, 11వ వార్డు శాఖ కార్యదర్శి చింతల పెంటయ్యపాల్గొన్నారు.



రామన్నపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ- రామన్నపేట



మెడికల్ కాలేజీ ఏర్పాటుకు నిబంధనలకు అనుగుణంగా రామన్నపేట మండలం ఉన్నందున 300 పడకల ఆసుపత్రి తో పాటు మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రామన్నపేట మండల యువజన, సామాజిక వేత్తలు సోమవారం హైదరాబాదులో విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోలి హరి కృష్ణ మాట్లాడుతూ రామన్నపేట పట్టణంలో 300 పడకల ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. వినతి పత్రంఅందజేసిన వారిలో నారపాక నాగరాజు, బాసమల్ల అనిల్, ఏబూషి శ్రీకాంత్, గట్టు కిరణ్ ఉన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

దీర్ఘకాలికంగా ఉన్న అపరిష్కృత ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రికి తహసీల్దార్ ద్వారా సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా తిరుమలగిరి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి.సుదర్శన్‌రావు, బనువరి నర్సయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ హాస్పిటల్లలో అమలు పరచాలని, పెన్షన్ కమ్యూటేషన్ కాలపరిమితి 15 ఏండ్ల నుండి 12 ఏండ్లకు తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మందడి పద్మారెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు మద్దూరిరాములు, కోశాధికారి పందిరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, సారంగుల నర్సయ్య, ఎండి రహ్మాన్‌అలీ, కె.దామోదరాచారి, ఎస్.సత్తిరెడ్డి, ఎస్.రాంరెడ్డి, సీహెచ్.మల్లయ్య, బి.అమృతారెడ్డి, జి.సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విశ్రాంతఉద్యోగుల సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర విశ్రాంతఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ అనారోగ్య కారణాలచే ఆస్పత్రుల్లో రూ.లక్షలబిల్లులు చెల్లించాల్సి వస్తున్నందున ప్రభుత్వం ఉచితంగా వైద్య



సేవలందించాలని కోరారు.రెండోపీఆర్సీని అమలు చేసి పెండింగ్‌లో ఉన్న డీఆర్‌లను వెంటనే చెల్లించాలని కోరారు.అదేవిధంగా ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్లు చెల్లించి నెలల తరబడి ఈ కుబేరులో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు.పెరుగుతున్న వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణం, జీవనవ్యయం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని పెన్షనర్ల కనీస పెన్షన్ రూ.30 వేలు ఉండే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై.లక్ష్మీనర్సయ్య, ఓరుగంటి సత్యనారాయణ,చిగురుపాటి.వరప్రసాదరావు, గడ్డం నర్సయ్య,భ్రమరాంబ, లక్ష్మీరాజ్యం, తిరుపతమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని ఎంజీనగర్‌తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి రత్నావత్ భరత్ ఐఆర్‌ఎస్‌చే పాఠశాల సామగ్రిని



(8 డ్యూయల్ డెస్కులు, 4 కుర్చీలు, ఆఫీస్ టేబుల్) వారి తమ్ముడు రత్నావత్ రవిచే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌రావు, సర్పంచ్ కమల్‌నాద్‌సింగ్, వార్డు సభ్యులు వీరన్న,బీఆర్‌ఎస్ గ్రామ సీనియర్ నాయకులు భిక్షం, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింగ్‌నాయక్, టీజీవీపీ రాష్ట్ర కార్యదర్శి వంశీ,యువజన నాయకులు బీప్‌సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ సంప్రదాయంలో పుణ్యానుమోదనమ్

నవతెలంగాణ-నాగారం

నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో ఇటీవలే మృతి చెందిన శతాధిక వృద్ధురాలు పాక రాములమ్మ దశదినకర్మను సోమవారం వారి కుటుంబసభ్యులు బౌద్ధ సంప్రదాయంలో సంస్కార విధిని పుణ్యానుమోదనమ్ పేరుతో నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించిన వారిని స్మరించుకొనుట మంగలాకరమని దానం అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సంతృప్తికరంగా జీవించి,పంచసీలాలను ఆచరించినచో మానవులు ఆనందంగా జీవించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాసకులు లింగాల అంజయ్య,బుక్కరాజు తిరుపతి యాదవ్,రావుల వినయ్,బహుజన నాయకులు వెంకట్, ధనుంజయ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నాగారం: వర్ధమానుకోట నుండి నర్సింహులగూడెం గ్రామానికి వెళ్లే దారిని రోడ్డు నిర్మాణం కోసం తీసుకున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియంకుమార్ డిమాండ్ చేశారు.సోమవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కు రోడ్డు మంజూరై రెండు సంవత్సరాలు గడిచిన ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉందని ఎద్దేవా చేశారు వర్షాకాలంలో ఇరు గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.అక్కడక్కడ కల్వర్టు నిర్మించిన అవి ధ్వంసమయ్యాయని సూచించారు.వెంటనే ఉన్నతఅధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆదేశించారు.ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు,తీగల వెంకన్న, కండే భిక్షం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

జులై 4,5వ తేదీలలో ప్రగతిశీల యువజన సంఘం 8 వ రాష్ట్ర మహాసభలు భద్రాది కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరుగుతాయని,సభలను విజయవంతం చేయాలని ఆ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య కోరారు.సోమవారం మండలకేంద్రంలో రాష్ట్రమహాసభల విజయవంతం కోసం ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బాదే మహేష్,దారమల నగేష్,శ్రీరాముల గణేష్, మహేష్, శ్రీను, వెంకటకృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



దళిత బహుజనుల విముక్తి కోసం పాటుపడిన చత్రపతి సాహుమహారాజ్

నవతెలంగాణ-తుంగతుర్తి

భారత సామాజిక ప్రజాస్వామ్యానికి మూల పురుషుడు,దేశంలో దళిత బహుజనులను అగ్రకుల పెత్తనం నుండి విముక్తి కోసం పాటుపడిన మహానుభావుడు చత్రపతి సాహు మహారాజ్ అని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుడిగే మల్లేష్‌యాదవ్ అన్నారు.సోమవారం తుంగతుర్తి మండలకేంద్రంలో చత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ దాసరి శ్రీను, నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్, ఉపాధ్యక్షులు కమటం శోభా భాయ్,తుంగతుర్తి మండల అధ్యక్షులు కొమ్ము జయరాజ్, జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు లక్ష్మణ్ సీనియర్ నాయకులు దాసరి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ విద్యాసంస్థలయాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ కోదాడరూరల్

జిల్లావ్యాప్తంగా బుక్స్,యూనిఫామ్స్,స్టేషనరీ అమ్ముతూ రూ.వేలకు వేలు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమేచర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు డిమాండ్ చేశారు.ఈవిషయమై సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేసి అనంతరం రెవెన్యూ అధికారులకు మెమోరాండం అందించి మాట్లాడారు. ప్రవేట్,కార్పొరేట్ స్కూల్, ఫీజులను నియంత్రించే సమగ్రమైన చట్టం తేవాలని. డబ్బులే పరమ అవధిగా ,టెక్నో, ఈ టెక్నో,పేర్లతో కొత్త కొత్తగా ప్రచారం చేసి తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఆకర్షణీయమైన పేర్లు కాకుండా కామన్ పేర్లు మాత్రమే పెట్టాలని, విద్యా మంత్రిత్వశాఖ ఆదేశాలను జిల్లాలో ఉన్నా ప్రవేట్ పాఠశాలలు భేఖతారు చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు పుస్తకాలు యూనిఫాంల పేరుతోటి ప్రత్యేకంగా రూములలో పుస్తకాలు పెట్టి ఎల్కేజీ నుండి టెన్త్ వరకు లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు,నందు, గోపి,లోకేష్, బాను,సుధాకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.



29న తిరుమలగిరిలో ప్రగతి నివేదన సభ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 27న తిరుమలగిరిలో నిర్వహించనున్న తుంగతుర్తి ప్రగతి నివేదన బహిరంగసభఅనివార్య కారణాల వలన ఈనెల 29వ తేదీకి వాయిదా పడిందని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో స్థానిక సర్పంచ్ నల్లురామచంద్రారెడ్డితో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, జిల్లా అభివృద్ధి ప్రదాత విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు,బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతున్నారన్నారు.కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గుండగాని శ్రీనివాస్,మండల నాయకులు గుండగానిదుర్గయ్య, కుశలవరెడ్డి, ఉపసర్పంచ్ పరమేష్,రమేష్, శ్రీహరి, ఎల్లయ్య, రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు,ఎరువులు,రుణాలు అందజేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రైతులందరికీ విత్తనాలు, ఎరువులు,బ్యాంకు రుణాలు అందజేసి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు.ఈవిషయమై సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటిపోతున్నప్పటికీ రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి బ్యాంకు రుణాలతో పాటు విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో వరి వేయొద్దని రైతులను గందరగోళం పరిచారన్నారు.నీటి సరఫరాను బట్టి వాతావరణాన్ని బట్టి ఏ ప్రాంతంలో ఏ పంట పండించాలో ఇప్పటికి ప్రకటించాలి నేటికి ప్రకటించలేదన్నారు.ఫలితంగా తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.విత్తనాలను వ్యవసాయ శాఖ సిఫారసు చేసినట్లుగా 30 శాతం సబ్సిడీలో గ్రామ యూనిట్‌గా ప్రభుత్వమే సరిపడే అంత విత్తనాలు సరఫరా చేయాలని కోరారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో శ్రీదేవికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఫోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, జిల్లా నాయకులు కనకారావు, దశరథ, నాగయ్య, సంపేట కాశయ్య, జిలేరు, రాజు,బయ్యా లింగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య,పీవైఎల్ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు,ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కారింగుల వెంకన్న, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

కక్కిరేణి పద్మావతికి ఘన నివాళి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలోని రవిమహల్‌లో సోమవారం ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్,చంద్రమోహన్ మాతృమూర్తి కక్కిరేణి పద్మావతి ప్రథమ సంవత్సరిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మా శెట్టి అనంతరాములు, ప్రధాన కార్యదర్శి బండారు రాజా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళు



లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృమూర్తి మరణం తీరనిలోటని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోనగిరి విజయకుమార్, రాచకొండ శ్రీనివాస్, కర్నాటి నాగేశ్వరరావు, గుడిపాటి హరి,కిరణ్‌కుమార్, వెంపటి రమేష్ తదతరులు పాల్గోన్నారు.

కొత్త పేస్కేల్ కోసం పీఆర్సీకమిటీని నియమించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వ పెన్షనర్లకు జులై ఒకటి నుండి ఇవ్వాల్సిన కొత్త పే స్కేల్ కోసం వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి న్యాయం చేయాలని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్ అన్నారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పెన్షనర్లకు జూలై ఒకటి నుండి ఇవ్వాల్సిన కొత్త పేస్కేల్ కోసం వెంటనే పీఆర్సీ కమిటీ నియమించాలని,నగదు రహిత వైద్య సేవలు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేవిధంగా చూడాలన్నారు.హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.పెన్షన్ కమ్యూటేషన్ కాలపరిమితి 15 ఏండ్ల నుంచి 12 ఏండ్లకు తగ్గించాలని, రెండవ పీఆర్సీ నియమించి మధ్యంతర భృతి విడుదల చేయాలని కోరారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాంప్రసాద్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి పులుసు పుల్లయ్య,కోశాధికారి సంపత్ రావు,రాష్ట్ర కౌన్సిలర్ ఓరుగంటి సత్యనారాయణ, రిటైర్డ్ ఉద్యోగులు అంతయ్య, మల్లయ్య, రామచంద్రారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సుధాకర్ రెడ్డి, యాదగిరి, దాసు, లింగయ్య లలిత, లాలమ్మ, మాధవరావు, జాన్, కృష్ణారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని హజీపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ విద్యార్థులకు సోమవారం భువనగిరి మాజీ డైరెక్టర్ రామిడి రామ్ రెడ్డి సతీమణి రామిడి బాలమణి స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయురాలు అరుణ, అంగన్వాడీ టీచర్ రేణుక, వార్డు సభ్యులు ఫక్కీరు శ్రీ వర్ధన్ రెడ్డి, మెట్ల నవీన్, బేతాళ వరలక్ష్మి మహేందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రామస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఐటి శాఖ మంత్రిని కలిసిన వెంకటరమణ గౌడ్

నవతెలంగాణ-ఆలేరు రూరల్



ఆలేరు మండలానికి చెందిన బీఆర్ఎస్ యూఎస్ యువనాయకులు దూడల వెంకటరమణ గౌడ్ సోమవారం ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఆయన వెంట యూఎస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాకేంద్రంలో జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో సుమారు వంద మంది ఆటో డ్రైవర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గాయపాక పరమేశ్వర్ . గూడ నర్సింగరావు, జనరల్ సెక్రటరీ కొమ్ము జగదీష్ బాబు, జాయింట్ సెక్రెటరీ పాదం రమేష్, కోశాధికారి ఎలవర్తి శ్రీనివాస్, సంస్థ సభ్యులు శ్రీనివాస్, సూరారం రాజేష్, యండి. మాజిద్, రవి, నర్సింహ్మా, మధు, తాటికొండ బాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సాహూ మహారాజ్ జయంతి

భువనగిరి: చత్రపతి సాహూ మహారాజ్ జయంతిని సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిలు కొండమడుగు రాజు బండారు బండారి రఘువర్ధన్ వడ్డేపల్లి దాసు, సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య, మండల అధ్యక్షుడు శిల్వేరి నర్సింగరావు, జంగాల ఎల్లయ్య, సోమారపు రవి, నాయకులు బర్రె నగేష్ పులి సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

సరిహద్దులు చూపించాలని వినతి

భువనగిరిరూరల్ :యాదగిరిగుట్ట మండలం మల్రిగూడ గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 580లో ప్రభుత్వ భూమికి సరిహద్దులు చూపించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పీవైఎల్ మహాసభను జయప్రదం చేయాలి

ఆలేరు రూరల్:జూలై 4 ,5 తేదీల్లో జరిగే ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పీవై ఎల్ జిల్లా అధ్యక్షుడు గుండు నరేందర్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని మందనపల్లి గ్రామంలో పీవై ఎల్ రాష్ట్ర ఎనిమిదవ మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడ కంచి కృష్ణ ,మహేష్ ,భాస్కర్, ఉదయ్, సుదర్శన్ ,బిక్షపతి ,మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

గుండ్ల గూడెం పాలకేంద్రం ఛైర్మెన్ రంగయ్య

ఆలేరు రూరల్ :మండలంలోని గుండ్లగూడ గ్రామంలో పాలకేంద్రం ఎన్నికలు సోమవారం నిర్వహించగా మైదం రంగయ్య నాలుగవసారి ఏకగ్రీవంగా పాల సంఘం ఛైర్మెన్‌గా ఎన్నికయ్యారు. నూతనంగా డైరెక్టర్లు ఇప్ప వెంకటరెడ్డి మేకల బాలరాజు దూడల హనుమయ్య ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రంగయ్య మాట్లాడుతూ ఎన్నికక సహకరించిన పాలకవర్గం మరియు ఆలేరు ఆశాజ్యోతి శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పాడి రైతులు ఛైర్మన్ కి శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాలకవర్గం గంగాధరి ఇస్తారి, పంతుల రాములు, గడ్డం యశ్వంత్ రెడ్డి, ఈరసారపు బిక్షపతి ,గొల్లపల్లి పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘంఛైర్మెన్‌గా కుమార్

ఆలేరురూరల్:మండలంలోని టంగుటూరు గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఛైర్మెన్‌గా మారుజోడు కుమార్ నూతన డైరెక్టర్లుగా బండి సబిత బండి సిద్ధులను సోమవారం ఎన్నుకున్నారు. సందర్భంగా ఎన్నికల అధికారిగా వడ్డేపల్లి సిద్దేశ్వర్ ఎన్నికల నిర్వహించి ఛైర్మెన్ నియామక పత్రం అందజేశారు. వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అది సీసీ రోడ్డు అంటే నవ్విపోదురు...

• మూణ్ణాలకే కంకర తేలి అధ్వాన స్థితికి

నవతెలంగాణ- రామన్నపేట

ప్రతి ఒక్కరూ మా గ్రామం, మా ప్రాంతం, మా వీధి అభివృద్ధి జరగాలని కోరుకుంటారు. అభివృద్ధి జరిగితే ఊరు అందం పెరగాలి, సౌకర్యాలు మెరుగై ప్రజలు ఆనందపడాలి, కానీ మండలంలో పలుచోట్ల పరిస్థితులు వేరుగా ఉన్నాయి. మండలానికి నిధులు పుష్కలంగా వస్తూ అభివృద్ధి ఉపందుకున్న పనుల్లో నాణ్యత లోపించి నవ్వుల పాలవుతుందనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. సిసి రోడ్లు, మురికి కాలువలు మూన్నాళ్ళకే సిమెంట్ పోయి కంకర తేలి శిథిలవస్తులకు చేరుతున్న సంఘటనలు మండలంలో పలు గ్రామాలలో చోటుచేసుకుంటున్నయి. సంబంధిత అధికారులు పనులను పర్యవేక్షిస్తున్న అవి కేవలం నామమాత్రమని విమర్శలు వస్తున్నాయి. మండలంలోని బి తుర్కపల్లి గ్రామంలో గత సంవత్సరం జూన్ మాసంలో 15 లక్షల రూపాయల వ్యయంతో మూడు ప్రధాన వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం కోసం శిలాఫలకాన్ని వేసి శంకుస్థాపన చేశారు. ఆ మరుసటి నెలలోనే రోడ్ల నిర్మాణం చేశారు. నిర్మించిన నాలుగైదు నెలల్లోనే సిసి రోడ్డుపై సిమెంట్ కొట్టుకుపోయి చిన్న, చిన్న కంకర తేలి, దుమ్ము మయం గా మారింది. చెప్పులు లేకుండా ఆ రోడ్డుపై నడిచే పరిస్థితి లేదని ఆ గ్రామ ప్రజల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోడ్లు వేశారని ఆనందపడాలో, మూన్నాళ్లకే రోడ్డు కంకర తేలి అద్వాన స్థితికి మారిందని బాధపడాలో తెలియడం లేదని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ వాళ్లే కాంట్రాక్టర్ గా ఉండడంతో ఎవరికి తెలపాలో తెలియడం లేదని పలువురు తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి విడుదల చేసే నిధుల అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు జరిగే మేలు ఏమోగానీ కాంట్రాక్టర్ కు జరిగే మేలు అధికంగా ఉంటుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డును క్షేత్రస్థాయిలో



పరిశీలించి, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా నూతన రోడ్డు ను నిర్మించాలని కోరుతున్నారు.

రోడ్డును తిరిగి నిర్మిస్తాం

ఐబిఆర్ ఏఈ గాలయ్య

కంకర తేలి ఉన్న రోడ్డును పరిశీలించాం, రోడ్డు వేసిన వెంటనే వర్షం కురవడం మూలంగా సిమెంట్ కొట్టుకుపోయి కంకర తేలింది. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా పరిశీలించి రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని ఆదేశించారు. తొందరలో రోడ్డు నిర్మించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చూస్తాం. నిర్మించిన ఆ రోడ్లకు బిల్లు చేయలేదు.

బస్వాపురం మదర్ డెయిరీ ఎన్నికలు జరిపించాలని వినతి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని బస్వాపురం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార యూనియన్ ఎన్నికలు జరిపించాలని కోరుతూ డీసీఓ ఆ గ్రామ పాల రైతులు వినతిపత్రం అందజేశారు. బస్వాపురం గ్రామంలో ప్రస్తుతం ఉన్న ఛైర్మెన్ కాలపరిమితి జూన్ 22వ తేదీతో ముగిసిందని, జూన్ 22వ తేదీన జనరల్ బాడీ సమావేశం నిర్వహించగా డైరెక్టర్ పదవి కాలం కోల్పోయి ఇద్దరు స్థానంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పదిమంది డైరెక్టర్లు ప్రస్తుతం ఛైర్మెన్‌కు ఉన్న కస్తూరి పాండు కు నలుగురు మద్దతుండగా, రాసాల దేవేందర్‌కు ఆరుగురు డైరెక్టర్ల మద్దతు ఉందని ఛైర్మన్ ఉన్న వ్యక్తి ఓడిపోతారని ఎన్నిక జరపడం లేదని, వెంటనే పాల సంఘం ఎన్నికలు జరపాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో డైరెక్టర్లు రసాల దేవేందర్,రసాల నరేష్,మచ్చ మధు, మచ్చ ఎలేష్, ఉడుత లక్ష్మమ్మ, తో పాటుగా రైతులు డి.మహేష్, ఎం.నర్సింహా,బాలమ్మ ఉన్నారు.

విద్యార్థుల జీవితాలను అయోమయంలో నెట్టేస్తున్న ఏబీవీపీ

నవతెలంగాణ-బొమ్మలరామరం

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేవనే దుష్ప్రచారంతో ఏబీవీపీ సభ్యులు సోమవారం ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయడం సిగ్గుచేటని బొమ్మలరామారం మండల బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బాల్ సింగ్ నాయక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ..2014 లో తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధతో దేశంలో ఎక్కడా లేని విద్యా వ్యవస్థను తయారు చేశారని, అందులో భాగంగానే మన ఊరు మన బడి కార్యక్రమం కింద ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులు, తాగునీటి గురించి 20 నుంచి 50 లక్షల రూపాయలు ఖర్చు చేశారన్నారు. మోడల్ టాయిలెట్స్, ప్రతి పాఠశాలకు మినీ వాటర్ ఫిల్టర్, ప్రతి విద్యార్థికీ రోజు మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో పెడుతున్నారని, ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు విద్యలో, మౌలిక వసతులు పోటీపడుతున్నాయని, నూతనంగా ప్రవేశ పెట్టిన ఇంగ్లీష్ మీడియం చక్కటి ఫలితాలను ఇస్తుందని, ఇలాంటి అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నా కానీ ఏబీవీపీ సభ్యులు దుష్ప్రచారంతో ధర్నాలు, బంద్ పేర్లతో విద్యార్థుల జీవితాలను అయోమయంలో నెట్టేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, సోషల్ మీడియా సభ్యులలు జమిల్ లాల్ నాయక్,నాగార్జున.నవీన్ నాయక్,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి ప్రమాద బీమా అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని ఫక్కీర్ గూడం గ్రామానికి చెందిన బెజనబోయిన కొండల్ ఇటీవల తాటి చెట్టు నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రమాదవశాత్తు రూ.ఐదు లక్షల రూపాయల బీమా చెక్కును సోమవారం గీత కార్మిక సంఘం అధ్యక్షులు మెడబోయిన మల్లేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లెబోయిన కృష్ణయ్య, సర్పంచ్ మెడబోయిన గణేష్, మాజీ అధ్యక్షులు అన్యాలపు సత్యనారాయణ,కొలిపాక శంకరయ్య, లక్ష్మీ నరసయ్య, దాసరి శంకరయ్య, జగర్ల వెంకటేష్ ,రమేష్, గంగాదేవి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

గృహ లక్ష్మీ పథకంలో వికలాంగులకు 15 లక్షలు ఇవ్వాలి

నవతెలంగాణ- రామన్నపేట

వికలాంగులకు గృహ లక్ష్మీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆ వేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు నామినేటేడ్ పదవుల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం జూలై 10న ఢిల్లీలో నిర్వహించే వికలాంగుల మహాధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల గైడర్ బొడ్డుపల్లి వెంకటేశం, మండలం కార్యదర్శి గిరిక లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, నీర్నాముల గ్రామ నాయకులు నోముల నరసింహ్మా, ఎండి.రషీద్, గుండాల ప్రసాద్, జుంపాల మల్లేశం, బూడిది ముత్యాలు, వంగాల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మనబోలును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఏకగ్రీవం తీర్మానం

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామాన్ని మండల కేంద్రం గా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద ,అన్ని పార్టీల ఏకగ్రీవం తీర్మానం. చేశారు.. అమ్మనబోలు గ్రామాన్ని మండల కేంద్రం గా ఏర్పాటు చేస్తే బీఆరెస్ పార్టీకి ఓట్లు వేయాలని గ్రామంలో ని అన్ని పార్టీల అధ్యక్షులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 321 రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకి చల్లురిచిన్నపోచయ్య , కలకుట్లకొమురయ్య , ఎలాగందులశ్రీనివాస్ బల్లరాజు ,బల్లనరహరి , శ్యామలబాస్కర్, కటకంనగేష్, కటకంశివ, గోపిశ్రీనివాస్, కలకుట్లఅశోక్ ,కేసరినరేందర్ కటకంప్రశాంత్, కటకంగణేష్, గణపురం నర్సింహులు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, నరేందర్, గుఱ్ఱం సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘ భవన నిర్మాణానికి బీర్ల ఐలయ్య ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం కొలనుపాక,రాఘవపురం గౌడ కులస్తుల గౌడ సంఘ భవన నిర్మాణానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షుడు కొంద్రజు వెంకటేశ్వరరాజు,ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్,ఎంపీటీసీ ప్రశాంత్,మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డ్ మెంబర్లు,యూత్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మదర్‌డెయిరీ ఛైర్మెన్‌గా కడకంచి కృష్ణ

నవతెలంగాన -ఆలేరురూరల్

మండలంలోని మందనపల్లి గ్రామంలో మదర్ డెయిరీ ఎన్నికలు నిర్వహించగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీకి చెందినకడకంచి కృష్ణ ఛైర్మెన్‌గా సోమవారం ఎన్నికయ్యారు కడకంచి సోమయ్య జంగా సుదర్శన్ లు నూతన డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు .అనంతరం వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండరీ ,ఉప సర్పంచ్ జంపాల సత్యనారాయణ ,ఆయా పార్టీలకు చెందిన నాయకులు సుంచు యాకోబు, గుండు బిక్షపతి ,పద్మ సుదర్శన్ ,ఉట్కూరు అండాలు, నోముల నర్సమ్మ ,అంజయ్య, సిద్దులు, అంజయ్య, సురేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కారించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నూకల జగదీష్ చంద్ర డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా పెన్షనర్ల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ టాప్రా రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల పోరాట కార్యక్రమం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. మొదటి దశలో జూలై 4, 5 తేదీలలో డివిజన్ కేంద్రాలలో లేదా ఎస్టీఓ పరిధిలో, రెండవ దశలో జూలై 20న జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమం ధర్నాలు నిర్వహించనున్నట్టు, మూడవ దశలో హైదరాబాద్ రాజధాని కేంద్రంలో ఆగస్టు మొదటి వారంలో మహా ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి వందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, ఈపీఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలన్నారు. గ్రాట్యుటీని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా 20 లక్షలు చెల్లించాలని, మెడికల్ అలవెన్స్ రూ. 600 నుండి 2000 రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పెన్షనర్ల జేఏసీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి ఎస్.యాదయ్య మాట్లాడుతూ పెన్షనర్ల జేఏసీ పిలుపుమేరకు అన్ని పెన్షన్ సంఘాల పెన్షనర్లు జూన్28వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జేఏసీ నాయకులు పన్నాల గోపాల్‌రెడ్డి, దాడి భాస్కర్‌రెడ్డి, టాప్రా జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండి. అబ్దుల్ ఖాదర్, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు పుణ్యమూర్తి లింగయ్య, టాప్రా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పాదూరు విద్యాసాగర్ రెడ్డి , పూర్వ రాష్ట్ర కార్యదర్శి కే.సత్తిరెడ్డి, టాప్రా రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, వీ. రమేష్, కోడి మల్లయ్య , ప్రకాష్ రావు, కౌసల్య, సావిత్రి ,సిహెచ్. సోమయ్య, సిహెచ్ .బిక్షమయ్య పి.వెంకట్ రెడ్డి, పులి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. హెల్త్ కార్డుపై అన్నిరకాల వైద్య సదుపాయాలు కల్పించాలని, రెండవ పీఆర్సీ ప్రకటించి, పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటీరియం రిలీఫ్ ప్రకటించి, మిగిలిన రెండు డీఆర్ మంజూరు చేయాలని, ప్రభుత్వం ట్రెజరీ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న పెన్షనర్స్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. తదితర సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, గంగిడి దామోదర్‌రెడ్డి, ఆకులపల్లి ఐజాక్, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వనం బుచ్చయ్య, చెన్నయ్య , గుమ్మడివెల్లి కోటయ్య, అంకూరి సుగుణయ్య, బొలసాని సత్యనారాయణ, మోటామోని పురుషోత్తం, జంపాల యాదగిరి,అసం పాండరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా పని చేయాలి

● డీఎస్పీ నరసింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని నల్లగొండ డీఎస్పీ నర్సింహారెడ్డి, ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి, ఎక్సైజ్ అధికారి చాణిక్య అన్నారు. జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గౌతమి జూనియర్ కళాశాల, ఎన్జీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. యువత, విద్యార్థులు మద్యం, గంజాయి, మత్తు ఇంజక్షన్లకు బానిసలు కావద్దని మత్తు పదార్థాలు వాడటం వల్ల అనేక దుష్పలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తమ పరిసరాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి మాన్పించే విధంగా కృషి చేయాలన్నారు. టూ టౌన్ సీఐ పీ. నాగదుర్గ ప్రసాద్, ఎస్సై ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలై మత్తు పదార్థాలు వాడే వారి వివరాలను వారి స్నేహితులు బంధువులు తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ జడ్జి జయరాజు, డీఎస్ఎల్ఏ దీప్తి, ట్రాఫిక్ సిఐ చీర్ల శ్రీనివాస్, సీడీపీఓ నిర్మల, కళాశాల పీడీ కడారి మల్లేష్ యాదవ్, అన్నపూర్ణ సేవా సమితి శ్రీకాంత్, సురేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలుగా అస్రాభి

నవతెలంగాణ-నాంపల్లి



మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షురాలుగా మండల కేంద్ర గ్రామపంచాయతీ ఉ పసర్పంచ్ ఎస్‌కే. అస్రాభి చాంద్ పాషాని నియామకం చేస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు మాధవి, విద్యారెడ్డి, పద్మ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామ శివారులో జరిగింది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బొడ్డు రమణ(30) నార్కట్‌పల్లి - అద్దంకి రహదారిపై ఉన్న గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కుమారుడిని చూడడానికి వెళుతుండగా నల్లగొండ నుంచి నార్కట్‌పల్లి వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో లారీ టైరు కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు వెంట ఒక సంవత్సరం బాబు ఉన్నారు. బాబుకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన బాబుకు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

ఆరోగ్యంగా తల్లి చిన్నారులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని సాయి ద్వారకాపురి కాలనీకి చెందిన సంగిశెట్టి సహదేవులు కుమార్తె మిర్యాల స్వాతి ఒకే కాన్పులో ముగ్గురి పిల్లలకు జన్మనిచ్చింది. గతవారం హైదరాబాద్, బంజారా హిల్స్‌లోని ఫెర్నాండేజ్ ఆసుపత్రిలో డెలివరీ కాగా చిన్నారులను ఆసుపత్రి వారు ఎన్ఐసీయూలో అబ్జర్వేషన్ లో ఉంచారు. కాగా సోమవారం తల్లి, ముగ్గురు పిల్లలతో చిట్యాల లోని అమ్మగారిల్లు చేరుకుంది. విషయం తెలుసుకున్న స్థానికులు చిన్నారులను చూడడానికి ఆసక్తి కనబరిచారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం చిట్యాల మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్ ద్వారా తెలియజేసే వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం గౌరవాధ్యక్షుడు వీరమళ్ల లింగయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు వేలిపల్లి సుదర్శన్ గుప్త, కందిమల్ల కృష్ణారెడ్డి, కోశాధికారి నారాయణరావు, సుధాకర్ రావు, పిశాటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులోపడి యువకుడు మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రమాదవశాత్తు ఏపీ లింగోటం చెరువులో తన స్కూటీతో సహ పడి యువకుడు మృత్యువాత పడిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం...నార్కట్‌పల్లికి చెందిన ఎళ్ల శివ (28) ఏపీ లింగోటం గ్రామం నుంచి ఎడవల్లి తన స్కూటీపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయి ఈత రాక చనిపోయినట్టు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఎన్నికలలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో ఇంటి స్థలం లేకుండా అద్దె ఇండ్లో ఉంటున్న నిరుపేదలతో కలిసి నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమై మాయమైతున్న జిల్లా ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ పేదవాళ్లకు ప్రభుత్వ భూములు పట్టాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నల్లగొండ లో సర్వేనెంబర్ 33 లో ప్రభుత్వ భూములు పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ప్రభుత్వ భూములలో పట్టాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం కింద నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, లోడింగి శ్రావణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, వీ. లెనిన్, పీ. సుజాత, గౌస్య షార్ఫీరా, నర్మదా, విజయ, నసత్ బేగం, ఫాతిమా, నీలా, సుజాత, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాల ఫీజుల దందాను అరికట్టాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల సీనియర్ నాయకులు కుర్ర శివనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించి గుర్తింపు లేని పాఠశాలను రద్దు చేయాలని కోరారు. పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపుని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల బాధ్యులు రాంబాబు, శివ, బబావలి, మహేష్, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పీడీని కలిసిన ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇటీవల నల్లగొండ జిల్లాకు నూతనంగా వచ్చిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణవేణిని ఏఐటీయూసీ అంగన్‌వాడీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పిడి దృష్టికి తీసుకువెళ్లారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని పిడి వారికి హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడమ సుమతమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ, అట్లూరి శాంతకుమారి , నల్లగంటి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మిర్యాలగూడ

సర్కారు స్కూళ్లను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తుందని ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి అవుట రోమన్ అన్నారు. సోమవారం తలపెట్టిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మౌలిక వసతుల కల్పనలో,మధ్యాహ్న భోజనం అందించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల ఫీజు దోపిడీ నియంత్రించి ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని స్వయంగా విద్యా శాఖ మంత్రి జనవరిలో ప్రకటించినా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయలేదని అన్నారు. ఫీజుల నియంత్రణకై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఒకే పేరుతో వందల బ్రాంచ్‌లు నిర్వహించినా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ బహిరంగ దోపిడీకి పాల్పడిన విద్యాశాఖ అధికారుల నియంత్రణ మాత్రం శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, మనీష్, బాలకృష్ణ, చరణ్, అపు, వంశీ, ఉపేందర్, లోకేష్, చందు, కీర్తి, మహేష్, రమేష్, సురేష్, వెంకట, ఉపేందర్ తదితర పాల్గొన్నారు.

విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని ప్రయివేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ అన్నారు. సోమవారం నల్లగొండలో డీఈవో బిక్షపతికి వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థ యజమాన్యంపై డీఈవో స్పందించి గుర్తింపును రద్దుచేసి యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్, టౌన్ అధ్యక్షులు వారుద్, ఎస్ఎఫ్ఐ నాయకులు నుమాన్, మధు, అఖిల్, కిరణ్, కిషోర్, మహేష్, కొటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చిట్యాల

న్యూ హోప్ అసోసియేషన్(ఐ ఆర్ సి ఏ) చిట్యాల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు నేరడ గ్రామంలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.న్యూ హోప్ అసోసియేషన్ కౌన్సిలర్ గోవర్ధన్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం వలన జరిగే నష్టాల పై ప్రజలకు వివరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ ఎడ్యుకేటర్ కుమార స్వామి, స్వప్న, విజయ, నిష, ప్రభాకర్, వెంకన్న, శ్రీను, వీరమల్ల అరుణ్, పిల్లలమర్రి శ్రీను, కల్లూరి శత్రజ్ఞ గౌడ్, కడారి శ్రీను, తదతరులు పాల్గొన్నారు.